
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
08 ఆగష్టు 2026
పేజీలు : 8




**సైదాపూర్, ఆగస్టు 7 (జనం సాక్షి):** సైదాపూర్ మండల కేంద్రంలో నూతన వ్యవసాయ మార్కెట్ భవన నిర్మాణానికి, 100 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మాణానికి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. మార్కెట్ యార్డు అభివృద్ధికి రూ.1.50 కోట్లు, గోదాం నిర్మాణానికి రూ.30 లక్షలు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. వనమహోత్సవంలో భాగంగా వెంకేపల్లి, సైదాపూర్ మండల కేంద్రాల్లో మంత్రి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైదాపూర్ మండలంలో చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న మార్కెట్ యార్డు అభివృద్ధి పనులు ప్రారంభించడం సంతోషకరమన్నారు. రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను సులభంగా విక్రయించుకునేందుకు మార్కెట్ యార్డు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. మండలంలోని ఏ గ్రామంలోనైనా ఐదు ఎకరాల భూమి కేటాయిస్తే సబ్ మార్కెట్ యార్డు ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజలంతా వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచేందుకు ప్రతి ఇంటా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, ఇంజక్షన్ బోర్లు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఐదు ఎకరాలకు పైగా భూమి ఉన్న రైతులు ఆయిల్‌పామ్ సాగు చేపట్టాలని కోరారు. సమీపంలో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ

మిగతా 4లో

ఆస్తి అంతా పిల్లలకే..

## చివరకు పూరిగుడిసెలో వృద్ధ దంపతుల జీవితం

**పెద్ద కొడుకు నిర్లక్ష్యం.. చిన్న కొడుకుపై వేధింపులు**

**అధికారులను ఆశ్రయించిన వృద్ధులు..**



**ముత్తారం ఆగస్టు 07(జనంసాక్షి):** జీవితాంతం కష్టపడి సంపాదించిన ఆస్తినంతా పిల్లలకు పంచిపెట్టి, వృద్ధాప్యంలో వారి అండదండలతో జీవించాలనుకున్న ఓ వృద్ధ దంపతుల ఆశలు ఆవిరయ్యాయి. చివరకు పూరిగుడిసెలో దయనీయ పరిస్థితుల్లో జీవిస్తూ, న్యాయం కోసం పోలీస్ స్టేషన్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన కొలిపాక లక్ష్మి (78), కొమురయ్య (90) దంపతులకు ఇద్దరు కుమారులు రాజయ్య, కుమార్, ఇద్దరు కుమార్తెలు సమ్మక్క, రమ ఉన్నారు. తమకు ఉన్న ఐదు ఎకరాల వ్యవసాయ భూమిలో ఇద్దరు కుమారులకు తలో రెండు ఎకరాల చొప్పున పంచిపెట్టారు. అంతేకాకుండా ఇద్దరికీ తలో ఆరు గుంటల ఇంటి స్థలం కొనుగోలు చేసి ఇల్లు కట్టుకునేందుకు అప్పగించారు.

వార్తా లోపలి పేజీలో

## సుల్తానాబాద్ లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు

- నియోజకవర్గంలో విద్యారంగ అభివృద్ధికీ రూ.50 కోట్లు కేటాయింపు
- చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుంది
- ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు



**సుల్తానాబాద్,ఆగస్టు 07(జనంసాక్షి) :** ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రెషర్స్ డే కార్యక్రమంలో శుక్రవారం ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా సుల్తానాబాద్ లోని శ్రీ. వెంకటేశ్వర చేనేత సొసైటీ వద్ద పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా భక్త మార్కండేయ, తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ గార్ల చిత్రపటాలకు తెలంగాణ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేయనున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో సుల్తానాబాద్ లో నెలకొల్పుతున్నట్టు చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి ఇది ప్రారంభమవుతుందన్నారు. ఉన్నత స్థాయి విద్యా ప్రమాణాలతో నర్సరీ నుండి ఇంటర్మీడియట్ వరకు ఇందులో విద్యాభ్యాసం ఉంటుందన్నారు. జూనియర్ కాలేజ్ విద్యార్థులకు ప్రభుత్వ ప్రకారం మధ్యాహ్న భోజన పథకాన్ని

మిగతా 3లో

## ఎఫ్ఎల్ఎన్ అమలుతో విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెరగాలి : కలెక్టర్ కోయ శ్రీహర్ష

- ప్రతి విద్యార్థికి ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానం అందేలా చర్యలు చేపట్టాలి




**పెద్దపల్లి,ఆగస్టు 07(జనంసాక్షి) :** ఫౌండేషనల్ లిట్రసి, అండ్ న్యూమరాసి. (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమాల సమర్థవంతమైన అమలు ద్వారానే విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించి,ప్రతి విద్యార్థి చదవడం,రాయడం,గణితంలో ప్రాథమిక నైపుణ్యాలు సాధించేలా చేయవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శుక్రవారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లాలోని 180 ఎఫ్ఎల్ఎన్ కాంపిటెంట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జిల్లాలో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాల అమలు, విద్యార్థుల ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞాన అభివృద్ధి, పాఠశాల స్థాయిలో చేపట్టాల్సిన కార్యాచరణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కనీస అభ్యసన సామర్థ్యాలను సాధించేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పాఠశాలల్లో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు విద్యార్థుల అభ్యసన స్థాయిలను నిరంతరం అంచనా వేసి,అవసరాలకు అనుగుణంగా బోధనా వ్యూహాలను అమలు చేయాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల పనితీరును క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ, ప్రతి విద్యార్థి అభ్యసన పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. చదవడం, రాయడం, గణితంలో ప్రాథమిక నైపుణ్యాలను ప్రతి విద్యార్థి తప్పనిసరిగా సాధించేలా కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. ఎంఈఓలు,కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు తరచూ పాఠశాలలను సందర్శించి ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాల అమలును పరిశీలించాలని, ఉపాధ్యాయులకు అవసరమైన మార్గదర్శకత్వం, సాంకేతిక సహకారం అందించాలని సూచించారు. విద్యార్థుల అభ్యసన ఫలితాలను నిరంతరం విశ్లేషించి, అవసరమైన చోట తక్షణ

మిగతా 3లో

# ప్రత్యామ్నాయ పంటల సాగుతోనే రైతులకు భరోసా

- రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వరి సాగును మరింత విస్తరించవద్దు
- ఆగస్టు 15 నుంచి 1.05 కోట్ల కుటుంబాలకు తెలంగాణ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ
- గత ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు... ప్రస్తుతం 16 లక్షలకు పైగా కొత్త కార్డుల మంజూరు
- మండల ప్రజావాణిని ప్రతి వారం తప్పనిసరిగా నిర్వహించి ప్రజల సమస్యలను స్థానికంగానే పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి







**పెద్దపల్లి,ఆగస్టు 07(జనంసాక్షి)**
రాష్ట్రంలో రానున్న రోజుల్లో వర్షపాతం తక్కువగా ఉండే అవకాశాలు ఉన్నందున రైతులను నీటి అవసరం అధికంగా ఉండే వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మళ్లించాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి లిలిఉత్తమ్ కుమార్ రెడ్డిలిలి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, యువజన సేవల శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి లిలిసంజయ్ జాజులిలి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సీజనల్ పరిస్థితులు, వ్యవసాయం, మండల ప్రజావాణి, వనమహోత్సవం, రేషన్ కార్డుల పంపిణీ, చేయూత పెన్షన్లు, పాఠశాల యూనిఫాంల కుట్టు పనుల పురోగతిని సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ లికోయ శ్రీహర్షలి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అంచనాల ప్రకారం రానున్న నెలల్లో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు వరి వంటి అధిక నీటి అవసరమున్న పంటల సాగును విస్తరించకుండా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలను చూసి రైతులు వరి సాగును పెంచే అవకాశం ఉందని, అలాంటి పరిస్థితి భవిష్యత్తులో రైతులకు నష్టాన్ని కలిగించే అవకాశం ఉన్నందున ప్రతి రైతుకు స్పష్టమైన సందేశం చేరేలా వ్యవసాయ అధికారులు పనిచేయాలని ఆదేశించారు. ప్రస్తుతం సాగునీటి విడుదలపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, మరో 15 రోజుల పాటు అన్ని ప్రధాన ప్రాజెక్టుల నీటి మట్టాలను సమీక్షించిన అనంతరం పరిస్థితులకు అనుగుణంగా సాగునీటి విడుదలపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కృష్ణా, గోదావరి నదీ పరివాహక ప్రాంతాల్లోకి వస్తున్న నీటి ప్రవాహాలను బట్టి అందుబాటులో ఉన్న ప్రతి జల వనరును నింపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అన్ని నీటిపారుదల ప్రాజెక్టుల నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో కొత్త రేషన్ కార్డుల జారీ జరగలేదని, ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం పేద కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని 16 లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసిందని చెప్పారు. రాష్ట్రంలోని 1.05 కోట్ల రేషన్ కార్డు లబ్ధిదారులందరికీ ఆగస్టు 15వ తేదీ నుంచి తెలంగాణ స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నట్లులిలి తెలిపారు. జిల్లాల్లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని పారదర్శకంగా, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా నిర్వహించి అర్హులైన ప్రతి కుటుంబానికి సకాలంలో అందేలా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి జిల్లాలో పంటల వైవిధ్యీకరణ కార్యాచరణ ప్రణాళికను యథావిధిగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రత్యామ్నాయ పంటలకు అవసరమైన అన్ని రకాల విత్తనాలను రైతులకు ముందుగానే అందుబాటులో ఉంచాలని సూచించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 99,81,167 ఎకరాల్లో వివిధ పంటల సాగు జరిగిందని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మళ్లించేందుకు విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఆగస్టు 15 తర్వాత వర్షపాతం మరింత తగ్గే అవకాశమున్నందున ప్రతి జిల్లాలో సాగునీటి సలహా సమావేశాలు నిర్వహించి నీటి లభ్యత ఆధారంగా సాగు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో భవిష్యత్తులో విద్యుత్ సరఫరాపైనా ప్రభావం ఉండే అవకాశమున్నందున నీటి వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, వరి సాగును మరింత పెంచవద్దని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 35 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగిందని, అది మరింత పెరగకుండా ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని ఆదేశించారు. కంది, పెసర, మినుములు విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచామని, పప్పుధాన్యాల విత్తనాల పంపిణీ కొనసాగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ వచ్చే నెల నుంచి ఎల్‌నినో ప్రభావం అధికంగా ఉండే అవకాశముందని నిపుణులు సూచిస్తున్నందున ప్రణాళికలు, పంటల వైవిధ్యీకరణ కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో వరి సాగులో కనీసం 50 శాతం విస్తీర్ణాన్ని ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించే లక్ష్యంతో పనిచేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా కనీసం 15 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్, పప్పుధాన్యాలు, కూరగాయలు, కంది, అలసందలు, పొద్దుతిరుగుడు, చిరుధాన్యాలు వంటి ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధుల సంపూర్ణ సహకారం అధికారులకు ఉంటుందని పేర్కొన్నారు. వనమహోత్సవం కింద నిర్దేశించిన మొక్కల నాటే లక్ష్యాలను పూర్తి చేసి, నాటిన మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. లిలివీబీజీఆర్ఏఎంజీలిలి కార్యక్రమంలో భాగంగా ఈ వర్షాకాలంలో సాధ్యమైనంత ఎక్కువ సంఖ్యలో ఇంకుడు గుంతలను నిర్మించాలని ఆదేశించారు. ఆగస్టు 15 నుంచి లిలి1.05 కోట్ల తెలంగాణ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలిలి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని, కొత్త లిలిచేయూత పెన్షన్లలిలి అర్హుల జాబితాను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సిద్ధం చేసి వచ్చే నెల నుంచి పెన్షన్లు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యవసాయ అధికారి, పౌర సరఫరాల శాఖ అధికారి, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారి, నీటిపారుదల శాఖ అధికారులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఎఫ్ఎల్ఎన్ అమలుతో విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెరగాలి: కలెక్టర్ కోయ శ్రీహర్ష

**- ప్రతి విద్యార్థికి ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానం అందేలా చర్యలు చేపట్టాలి**



**పెద్దపల్లి,ఆగస్టు 07(జనంసాక్షి) :** ఫౌండేషనల్ లిట్రసి,అండ్ న్యూమరాసి.(ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమాల సమర్థవంతమైన అమలు ద్వారానే విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించి, ప్రతి విద్యార్థి చదవడం, రాయడం, గణితంలో ప్రాథమిక నైపుణ్యాలు సాధించేలా చేయవచ్చని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి అన్నారు. శుక్రవారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లాలోని 180 ఎఫ్ఎల్ఎన్ కాంపిటెంట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జిల్లాలో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాల అమలు, విద్యార్థుల ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞాన అభివృద్ధి, పాఠశాల స్థాయిలో చేపట్టాల్సిన కార్యాచరణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కనీస అభ్యసన సామర్థ్యాలను సాధించేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పాఠశాలల్లో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు విద్యార్థుల అభ్యసన స్థాయిలను నిరంతరం అంచనా వేసి, అవసరాలకు అనుగుణంగా బోధనా వ్యూహాలను అమలు చేయాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల పనితీరును క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ, ప్రతి విద్యార్థి అభ్యసన పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. చదవడం, రాయడం, గణితంలో ప్రాథమిక నైపుణ్యాలను ప్రతి విద్యార్థి తప్పనిసరిగా సాధించేలా కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. ఎంఈఓలు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు తరచూ పాఠశాలలను సందర్శించి ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాల అమలును పరిశీలించాలని, ఉపాధ్యాయులకు అవసరమైన మార్గదర్శకత్వం, సాంకేతిక సహకారం అందించాలని సూచించారు. విద్యార్థుల అభ్యసన ఫలితాలను నిరంతరం విశ్లేషించి, అవసరమైన చోట తక్షణ సవరణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా విద్యాశాఖాధికారులు పాఠశాలల్లో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా కార్యాచరణ కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. 'ప్రతి విద్యార్థి చదవడం, రాయడం, గణితంలో ప్రాథమిక నైపుణ్యాలను సాధించేలా కృషి చేయడం ఉపాధ్యాయులందరి ప్రధాన బాధ్యత" అని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద, ఏఎంఓ డా. పి.ఎం. షేక్, డీఆర్‌పీలు, ఎంఈఓలు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు, 180 ఎఫ్ఎల్ఎన్ కాంపిటెంట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ చివరి నాటికి పంచాయతీరాజ్ అభివృద్ధి పనులు పూర్తి చేయాలి:కలెక్టర్ కోయ శ్రీహర్ష

**- పాఠశాల భవనాల మరమ్మత్తులు, అదనపు తరగతి గదుల నిర్మాణం వేగవంతం చేయాలి**

**- పంచాయతీరాజ్ శాఖ అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి,ఆగస్టు 07(జనంసాక్షి) : పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులను సెప్టెంబర్ చివరి నాటికి పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో రామగుండం, మంథని నియోజకవర్గం లోని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అన్ని అభివృద్ధి పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి పనిపై నిరంతర పర్యవేక్షణ చేపట్టి, ఎక్కడా జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాల భవనాల మరమ్మత్తు పనులు, అదనపు తరగతి గదుల నిర్మాణం, హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి సెప్టెంబర్ చివరి నాటికి పూర్తిచేయాలని తెలిపారు. విద్యార్థులు, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందేలా పనులను నాణ్యతతో చేపట్టాలని సూచించారు. సీఎస్ఆర్ నిధులతో నిర్మిస్తున్న బస్సు షెల్టర్లు, వైకుంఠధామాలు, చిన్నపిల్లల పార్కుల నిర్మాణ పనులను కూడా నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ పడకుండా నిర్మాణ ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని తెలిపారు. అభివృద్ధి పనుల పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షిస్తూ, నిర్ణయించిన లక్ష్యాలను సాధించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ సూపరింటెండింగ్ ఇంజనీర్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శంకరయ్య, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటయ్య,అసిస్టెంట్ ఇంజనీర్లు,తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యాన పంటలకు పూల తోటలతో రైతులకు అధిక లాభాలు

**- పంటల నమోదు తప్పకుండా చేసుకోవాలి**

**- మండల ఉద్యానవన విస్తరణ అధికారి బి. రాము**

**పెద్దపల్లి,ఆగస్టు 07(జనంసాక్షి) :** పాలకుర్తి మండలం లోనీ పుట్నూర్, కుక్కలగూడూర్, వెంనూర్ శివార్లలోని గ్రాఫ్టెడ్ వంకాయ, మునగ,పామాయిల్, కూరగాయ,పూల తోటలను మండల ఉద్యాన విస్తరణ అధికారి బి. రాము పరిశీలించారు.ఈసారి తెలంగాణ ప్రభుత్వం ఉద్యానశాఖ వారు రైతులు పంట మార్పిడి చేపట్టాలని వరి,పత్తి, మొక్కజొన్న పంటలకి ప్రత్యామ్నాయంగా కూరగాయలు,పండ్లు,పామాయిల్ తోటల సాగు చేపట్టాలని ఉద్యాన విస్తరణ అధికారి బి. రాము అన్నారు.ఉద్యాన పంటలైన పామాయిల్,డ్రిప్,స్ప్రింక్లర్,డ్రిప్,పండ్లు,కూరగాయలకూ సంబంధించి అమలులో ఉన్న అన్నీ పథకాల ప్రయోజనాలు/రాయితీలు పొందెందుకు తప్పకుండా రైతు రిజిస్ట్రీ (పంటల నమోదు) సర్వే నంబర్ ప్రకారం తప్పకుండా చేయాలన్నారు.ఈ మేరకు పంట మార్పిడి విధానం ప్రత్యామ్నాయ పంటల సాగు పై రైతులకు పలు సూచనలు, సలహాలు చేశారు.పంట మార్పిడి తో రైతులకు ఆదాయ మార్గాలు ఏర్పడతాయాని,మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు.బోర్ల కింద బావులా కింద డ్రిప్ తో పాటు ఉద్యాన పంటలైన కూరగాయలు,పండ్లు,పామాయిల్,పూల తోటలు సాగు చేయాలన్నారు.ఫార్మ్ పాండ్స్ 100% సబ్సిడీతో ఉందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ.కూరగాయల సాగులో మేలైన మల్చింగ్ పద్ధతిలో సాగు చేసే రైతుల తో ప్రశాంత్,ఎఈఓ లు కుమ్మం శ్రీకాంత్,జూపాక సుష్మ ,రైతులు ఉద్యానవన రైతులు నలిమేల సాగర్,నలిమెలా మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ప్రజా వ్యతిరేక పాలన పై ఉద్యమించాలి

**- సిపిఐ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర విజయవంతం చేయాలి**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం**




**పెద్దపల్లి,ఆగస్టు 07(జనంసాక్షి) :** బిజెపి ప్రజా వ్యతిరేక పాలన పై ఉద్యమించాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో ఆగస్టు 10నుండి 13 వరకు పెద్దపల్లి జిల్లాలో తలపెట్టిన ప్రజా చైతన్య యాత్రను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున సిపిఐ పార్టీ జిల్లా కార్యాలయంలో ప్రజా చైతన్య యాత్ర వాల్ పోస్టర్ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము అవలంబిస్తున్న నయా ఫాసిస్టు విధానాలను తిప్పికొట్టేందుకు ప్రజలంతా సంఘటితం కావాలని, ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ తిరోగమన విధానాలతో దేశ సామాజిక రాజకీయ ఆర్థిక పరిస్థితులు నిత్యము దిగజారుతున్నాయని, భారతదేశ చరిత్రలోనే అత్యంత ప్రజా వ్యతిరేక కార్పొరేట్ సామ్రాజ్యవాద అనుకూల మతతత్వ నిరంకుశ అవినీతి బాహ్యామైన పరిపాలనను కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తుందని, ధరల పెరుగులను అరికట్టడంలో, ద్రవ్యోల్బణం నియంత్రణలో ప్రభుత్వం దారుణంగా విఫలమైందని, బిజెపి అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపుమేరకు ఆగస్టు 6 నుండి 14 వరకు ప్రజా సమస్యలపై ప్రజా చైతన్య యాత్రలు నిర్వహిస్తున్నదనీ, అందులో భాగంగా పెద్దపల్లి జిల్లాలో ఆగస్టు 10 న సుల్తానాబాద్ లో ప్రారంభం అయి 13 నా గోదావరిఖని లో ముగుస్తుందని అన్నారు. సెప్టెంబర్ 1 న్యూఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో నిర్వహించే బద్లావు జరూరి, హై చలో ఢిల్లీ ర్యాలీ విజయవంతం చేయాలని, సిపిఐ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాలోని ప్రతీ మండల కేంద్రం మరియు ప్రతీ గ్రామం వరకు ఈ నెల 10 వ తేదీ నుండి 13వ తేదీ వరకు ప్రజా చైతన్య ను విజయవంతం చేయాలని సిపిఐ కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గోసిక మోహన్,గౌతమ్ గోవర్ధన్,జిల్లా సమితి సభ్యులు ఆరెపల్లి మానస్ కుమార్,పూసాల రమేష్ లతో పాటు పెర్క శివ,కుక్క రవి,కల్లేపల్లి శంకర్,బొంకూరి ఎల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.



## ఎఫ్ఎల్ఎన్ అమలుతో విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెరగాలి : కలెక్టర్ కోయ శ్రీహర్ష

సవరణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.జిల్లా విద్యాశాఖాధికారులు పాఠశాలల్లో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా కార్యాచరణ కొనసాగించాలని కలెక్టర్ సూచించారు."ప్రతి విద్యార్థి చదవడం, రాయడం, గణితంలో ప్రాథమిక నైపుణ్యాలను సాధించేలా కృషి చేయడం ఉపాధ్యాయులందరి ప్రధాన బాధ్యత" అని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద,ఏఎంఒ డా. పి.ఎం. షేక్, డీఆర్పీలు,ఎంఈఓలు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు, 180 ఎఫ్ఎల్ఎన్ కాంపిటెంట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు



ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. చేనేత సొసైటీ ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.10 లక్షలు, పద్మశాలి సంఘం భవన పూర్తి స్థాయి నిర్మాణ పనులకు రూ. 5 లక్షలు కేటాయిస్తున్నామని స్థానిక చేనేత సొసైటీ బకాయిల మాఫీ కోసం సంబంధిత మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. చేనేత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో చదివిన వారు ఎంతో ఉన్నత స్థానాల్లో ఉన్నారని చెప్పారు. తాను కూడా ఇదే కళాశాలలో చదవడం గర్వంగా ఉందన్నారు. పూర్వ విద్యార్థిగా కళాశాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. కాలేజీని మంచి ఫలితాలతో క్రమశిక్షణతో నడుపుతున్న ప్రిన్సిపాల్ ను,అధ్యాపకులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, జిల్లా లైబ్రరీ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్, వైస్ చైర్మన్ అంతటి పుష్పలత కమిషనర్ టి రమేష్, కౌన్సిలర్లు పద్మశాలి సంఘం సభ్యులు, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,ఓదెల మల్లన్న దేవాలయ చైర్మన్, చీకట్ల మొండయ్య స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్,కాంగ్రెస్ నాయకులు పన్నాల రామన్న, ప్రిన్సిపాల్ రామచంద్రారెడ్డి,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## కొమండ్లపల్లి జంక్షన్లో డివైడర్ ఏర్పాటు చేయాలి



**సుల్తానాబాద్,ఆగస్టు 07(జనంసాక్షి) :** మండలంలోని నీరుకుల్ల గ్రామపంచాయతీ పరిధిలోని కొమండ్లపల్లి--కాట్నపల్లి మెయిన్ రోడ్డు జంక్షన్ వద్ద తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో అక్కడ డివైడర్ ఏర్పాటు చేయాలని నీరుకుల్ల గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం చేసింది.తీర్మానం ప్రతులను శుక్రవారం సుల్తానాబాద్ సీఐతో పాటు సంబంధిత అధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కాంపల్లి సతీష్ మాట్లాడుతూ, కొమండ్లపల్లి గ్రామం నుంచి కాట్నపల్లి మెయిన్ రోడ్ వైపు వెళ్లే వాహనదారులు యూ-టర్న్ కోసం దాదాపు కిలోమీటరు దూరం ప్రయాణించి తిరిగి రావాల్సి వస్తోందని తెలిపారు. దీంతో పలువురు నిబంధనలను ఉల్లంఘించి నేరుగా రహదారిని దాటేందుకు ప్రయత్నించడం వల్ల తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు.ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా జంక్షన్ వద్ద డివైడర్తో పాటు అవసరమైన ట్రాఫిక్ భద్రతా చర్యలు చేపట్టాలని గ్రామపంచాయతీ తరపున అధికారులను కోరినట్లు తెలిపారు. ఈ ప్రతిపాదనపై అధికారులు సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు.ప్రమాదాల నివారణకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు.

## అథ్లెటిక్స్ పోటీలకు ఆల్ఫోర్స్ విద్యార్థులు అభినందించిన అధినేత నరేందర్ రెడ్డి




**సుల్తానాబాద్,ఆగస్టు 07(జనంసాక్షి) :** రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ విద్యార్థులు ఎంపికైనట్లు అధినేత నరేందర్ రెడ్డి తెలిపారు.జావలిన్ త్రో దే సందర్భంగా జిల్లాలోని ఎన్టిపిసి లో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీల్లో సుల్తానాబాద్ ఆల్ఫోర్స్ పాఠశాలకు చెందిన ఆదిత్య పథకం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని,ఈ సందర్భంగా విద్యార్థులను అభినందిస్తూ కేవలం చదువులకే పరిమితం కాకుండా క్రీడలకు అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు నరేందర్ రెడ్డి తెలిపారు.ప్రతిభ కనబరిచే క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. నేటి నుంచి హన్మకొండలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో ఆదిత్య పాల్గొంటారని పేర్కొన్నారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం తదితరులు ఉన్నారు.



## విద్యార్థులు లక్ష్యం వైపు పయనించాలి

**- పద్మశాలి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వేముల రామ్మూర్తి,అయిల రమేష్**

**సుల్తానాబాద్,ఆగస్టు 07(జనంసాక్షి) :** విద్యార్థులు లక్ష్యం వైపు పయనించాలని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వేముల రామ్మూర్తి ఆయిల రమేష్ లు అన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో కీర్తిశేషులు పెగడ చందు జయంతిని పురస్కరించుకొని వారి కుటుంబ సభ్యులు పెగడ శారద ఐలయ్య, పరశురాములు లు జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు సాయిరి మహేందర్ పదవ తరగతి విద్యార్థులకు నోటుబుక్స్ పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పెగడ చందు అకాల మృతి చెందడంతో వారి జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం చందు పేరుమీద విద్యార్థులకు సేవా కార్యక్రమాలు వారి కుటుంబ సభ్యులు చేపట్టడం అభినందనీయమని విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని లక్ష్యంతో సేవా కార్యక్రమాలు చేయడం గర్వించదగ్గ విషయమన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు,పలువురు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల సంక్షేమానికి కృషి

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణారావు**



**సుల్తానాబాద్,ఆగస్టు 07(జనంసాక్షి) :** చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ లోని శ్రీ శ్రీనివాస చేనేత సొసైటీ వద్ద పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ చేనేత దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు.భక్త మార్కండేయ, తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం చేనేత కార్మికులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ, చేనేత సొసైటీ కంపౌండ్ వాల్ కు రూ.10 లక్షలు, పద్మశాలి సంఘం కమ్యూనిటీ హాల్ పూర్తి స్థాయి నిర్మాణా పనులకు రూ.5 లక్షలు కేటాయిస్తున్నట్లు చెప్పారు. స్థానిక చేనేత సొసైటీ బకాయిల మాఫీ కోసం చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారిని కలిసి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చేనేత కార్మికుల సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని, వాటి పరిష్కారానికి పూర్తిస్థాయిలో తనను వినియోగించుకోవాలని కోరారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్ పర్సన్, కమీషనర్, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు వేముల రామ్మూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఐల రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు సాయిరి మహేందర్, ఓదెల దేవస్థానం చైర్మన్ చీకట్ల మొండయ్య, డైరెక్టర్ సామల యమున హరికృష్ణ, చేనేత సొసైటీ అధ్యక్షురాలు గోలి పద్మ శ్రీనివాస్, కౌన్సిలర్ గాదాసు మంజుల రవి,జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు మేరుగు యాదగిరి,మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుండ మురళి,పోపా జిల్లా కార్యదర్శి సామల రాజేంద్ర ప్రసాద్,తుమ్మ రాములు, పల్లా సురేష్,కుమార్ కిషోర్, గోరె మియా,కామని వెంకట రమణ,ఎలిగేటి రమేష్,ఎల్లె రాజు, సామల రాకేష్, లతో పాటు పెద్ద సంఖ్యలో చేనేత కార్మికులు పాల్గొన్నారు.



## రాష్ట్ర మంత్రి హోదా పొందిన ఎమ్మెల్యేకు మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచులు

ఎలిగేడు,ఆగస్టు 07(జనంసాక్షి) :
రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా ఉన్న పెద్దపల్లి ఎమ్మెల్యేకు రాష్ట్ర మంత్రి హోదా లభించిన సందర్భంగా,శుక్రవారం ఎలిగేడు మండలం ర్యాకల్ దేవ్‌పల్లి గ్రామ సర్పంచ్ మద్దెల రమాదేవి-సంపత్,ఉప సర్పంచ్ శివకృష్ణ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి హోదా లభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ,ప్రజలకు మరింత సేవలు అందుతాయని ఆకాంక్షించారు.

## నూతన సీసీ రోడ్డును పనులను ప్రారంభించిన కొమురయ్య



ఎలిగేడు,ఆగస్టు 07(జనంసాక్షి) :
ధూలికట్ట గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధులతో 11 వ వార్డులో రెండు లక్షల అంచనా వ్యయంతో నూతన సీసీ రోడ్డును పనులను కొబ్బరికాయ కొట్టి సర్పంచ్ మారం కొమురయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,పాలకవర్గ సభ్యులు,కార్యదర్శి,తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ స్థాయిలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

బోధన్, ఆగస్టు 7 ( జనంసాక్షి ) :
బోధన్ ప్రాజెక్టు పరిధిలో శుక్రవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోధన్ మున్సిపల్ చైర్మన్ తూము పద్మ శరత్ రెడ్డి మాట్లాడుతూ, బిడ్డ పుట్టిన గంట లోపల ముర్రుపాలు పట్టించాలని, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు ఇవ్వాలన్నారు. తల్లిపాలే బిడ్డకు సంపూర్ణ పోషణ అందిస్తాయని, ఏడవ నెల నుంచి అనుబంధ పోషకాహారం వయసుకు తగినంత ఇస్తూ రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు కూడా కొనసాగించాలన్నారు. అదే విధంగా అంగన్వాడీలో ఇచ్చేటువంటి పోషకాహారం గర్భిణీలు, బాలింతలు, పిల్లలు వినియోగించుకోవాలని అంగన్వాడీ కేంద్రాలకు పిల్లలను పంపించాలని మున్సిపల్ చైర్మన్ తూము పద్మ శరత్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో బోధన్ సిడిపిఓ నందిని, బోధన్ ఉప వైద్యాధికారిణి విద్య, ఐసిడిఎస్ సూపర్వైజర్లు గోపి లక్ష్మి, గంగవేణి, ఆసియా, సావిత్రి, అంగన్వాడీ టీచర్లు, గర్భిణీ, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు. అనంతరం గర్భిణీలకు సామూహిక సీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమము నిర్వహించారు.



## శ్రీకృష్ణ సేవ-విద్య చైతన్య యాత్రను విజయవంతం చేయండి



గోదావరిఖని, జనంసాక్షి :
శ్రీకృష్ణ సేవ విద్య చైతన్య యాత్రలో భాగంగా యాదవ చారిటబుల్ ట్రస్ట్ అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో రామగుండం నియోజకవర్గం గోదావరిఖని కేంద్రంలో యాదవ సంఘం భవనంలో ఏబివైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి గుంపుల ఓదెలయాదవ్ అధ్యక్షతన ముఖ్యఅతిథులు ఏబివైఎం జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేశం యాదవ్, యాదవ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మారం తిరుపతియాదవ్ పాల్గొన్నారు.శ్రీకృష్ణ సేవ విద్య చైతన్య యాత్రలో భాగంగా ఈనెల 14వ తేదీన మంథని పట్టణంలో ప్రారంభమై 19న కార్పొరేషన్‌లోకి ప్రవేశిస్తుందని, అట్టి రథయాత్ర ఉద్దేశాన్ని రామగుండం కార్పొరేషన్ యాదవ్ ప్రజల వద్దకు తీసుకెళ్లాలని రామగుండం నియోజకవర్గంలోని యాదవులకు విజ్ఞప్తి చేశారు.ఇందులో యాదవ సంఘం నాయకులు, గొర్రెల కాపరులు, యువజన నాయకులు, మహిళా సంఘ నాయకులు,విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.పెద్దపెల్లి జిల్లా యాదవులకు,బలహీన వర్గాల పేద పిల్లల కోసం, జిల్లా కేంద్రంలోని విద్యార్థుల విద్య కోసం భారీ భవనాన్ని నిర్మిస్తున్నామని,ఆ నిర్మాణ నిధి సమీకరణ కోసం ఈ యాత్రలో వివరిస్తామన్నారు. భావి భారత పౌరులను తయారు చేయడమే యాదవ్ చారిటీ ట్రస్ట్ లక్ష్యమని అన్నారు.అందరి సమక్షంలో యాత్ర కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల రాజేష్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి మండే లింగయ్యయాదవ్, కార్యదర్శి భోయిని మల్లేష్‌యాదవ్,జిల్లా నాయకులు మేకల గోపాలకృష్ణయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

### వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు చేసుకున్న..

## స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలి

- కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి..
- క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో జైలు బరో జయప్రదం చేయండి..
- ఐఎఫ్‌టీయూ, ఏఐకేఎంఎస్ పెద్దపల్లి జిల్లా కమిటీ..



గోదావరిఖని, జనంసాక్షి :
స్థానిక గాంధీనగర్‌లోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో ఐఎఫ్‌టీయూ, ఏఐకేఎంఎస్ జిల్లా ముఖ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ, ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు మేరుగు చంద్రయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్వదేశీ,విదేశీ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా, రైతు కార్మిక ప్రజలకు వ్యతిరేకంగా, చిన్న మధ్య తరహా వ్యాపార సంస్థలకు వ్యతిరేకంగా కొనసాగిస్తున్న విధానాల వల్ల దేశంలో పేదరికం,అసమానతలు దారుణంగా పెరిగిపోతున్నాయన్నారు. నాడు స్వతంత్ర సమరంలో 1942 క్విట్ ఇండియా ఉద్యమ నినాదం, బ్రిటిష్ పాలకులారా దేశాన్ని వదిలి వెళ్ళిపోవాలని ఆనాడు పోరాడి దేశ స్వాతంత్రాన్ని సాధించుకున్నట్లుగా కార్పొరేటర్ సంస్థలన్నీ భారత వ్యవసాయ రంగం నుండి వైదొలగాలని రైతులను వ్యవసాయ రంగాన్ని పూర్తిగా దెబ్బ తీసే స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్, ప్రధాన కార్యదర్శి బి.అశోక్, ఉపాధ్యక్షులు చిలుక శంకర్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు గుండేటి మల్లేశం, నాయకులు ఐ. రాజేశం, చింతల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల కోసం.. మార్కెట్ యార్డు!

**"రూ.1.50 కోట్లతో నూతన భవనం - రూ.30 లక్షలతో గోదాం**

అందుబాటులో ఉన్నం దున రైతులు ఈ సాగును ప్రోత్సహించుకోవాలని సూచించారు.'జలసిరి' కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మంత్రి పిలుపు నిచ్చారు. భవిష్యత్తులో హుస్నాబాద్ నియోజకవర్గం లో అభివృద్ధి కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా, మార్కెట్ చైర్మన్ దొంత సుధాకర్, సైదాపూర్ సర్పంచ్ సప్పు సంతోష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చాడ కొండల్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు కొత్త తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుండారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య





బోయినపల్లి ఆగస్టు 07 (జనంసాక్షి)
తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో జీవితంపై విరక్తి చెందిన ఓ వ్యక్తి ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. బోయినపల్లి ఎస్ ఐ రమాకాంత్ తెలిపిన వివరాల ప్రకారం బోయినపల్లి గ్రామానికి చెందిన భోటుకు మహేష్ (34) శుక్రవారం తన నివాసంలో దూలానికి నైలాన్ తాడుతో ఉరివేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు అతడిని కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు.మృతుడి తల్లి భోటుకు లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బోయినపల్లి ఎస్ ఐ రమాకాంత్ తెలిపారు.

### యు ఎస్ పి సి ఆధ్వర్యంలో

## నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపిన ఉపాధ్యాయులు



కోరుట్ల, ఆగస్టు 7(జనం సాక్షి )
రాష్ట్రంలోని ఉపాధ్యాయ, విద్యారంగా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా యూఎస్పిసి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలో యూఎస్పిసి ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లాలో వివిధ పాఠశాలలో నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు. టి ఎస్ ఎస్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందూరి రాజా రెడ్డి కార్యక్రమంలో పాల్గొని మద్దతు ప్రకటించి ఉపాధ్యాయులతో పాటు పాల్గొన్నారు.మధ్యాహ్న భోజనం విరామ సమయంలో డిసిఇబి శిక్షణ కార్యక్రమంలో, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిజేస్తూ నూతన ప్రభుత్వం వచ్చిన వివిధ కారణాలతో కాలయాపన జేస్తూ దాటవేస్తూ, ఆరు డి ఏ లు, పిఆర్సి పెండింగ్, రిటైర్డ్ ఉపాధ్యాయుల బకాయిలు విడుదల చేయాలని లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో యూ ఎస్ పి సి బాధ్యులు అంబటి భూమేశ్వర్, దాశెట్టి రవీందర్ రెడ్డి,నునవత్ రాజు, అచ్చ విజయ భాస్కర్,బెజ్జరాపు మురళి, వేణుగోపాల్, రామేశ్వర్, అనిల్ రెడ్డి,నీలం సంపత్,బన్న, గోవింద్, రవీందర్,నరేందర్,రవికంటి పవన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

### ఆస్తి అంతా పిల్లలకే..

## చివరకు పూరిగుడిసెలో వృద్ధ దంపతుల జీవితం

### పెద్ద కొడుకు నిర్లక్ష్యం.. చిన్న కొడుకుపై వేధింపులు

### అధికారులను ఆశ్రయించిన వృద్ధులు..



తమ జీవనోపాధి కోసం ఒక ఎకరం భూమిని మాత్రమే ఉంచుకున్నారు.అయితే ప్రస్తుతం కొమురయ్య తీవ్ర అనారోగ్యంతో మంచానికే పరిమితమయ్యారు. భార్య లక్ష్మి తన చిన్న కుమారుడు కుమార్ సహాయంతో భర్తకు సేవలు చేస్తూ కాలం గడుపుతోంది. వారు నివసిస్తున్న పూరిగుడిసె వర్షాలకు కారిపోతూ, ఎండలకు తట్టుకోలేని స్థితిలో ఉండటంతో ఎప్పుడు కూలిపోతుందోనన్న భయంతో బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నామని వృద్ధ దంపతులు కన్నీటి పర్యంతమయ్యారు. తమ పెద్ద కుమారుడు రాజయ్య తమను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నాడని వారు ఆరోపించారు. తమకు అన్నం పెట్టి ఆలనాపాలన చూస్తున్న చిన్న కుమారుడు కుమార్‌పై కూడా రాజయ్య, ఆయన భార్య తిరుపతమ్మ తరచూ గొడవలకు దిగుతున్నారని వాపోయారు.తల్లిదండ్రులకు ఎందుకు అన్నం పెడుతున్నావు" అంటూ చిన్న కుమారుడిని వేధిస్తున్నారని వారు తెలిపారు.ఈ విషయమై సుమారు 15 రోజుల క్రితం ముత్తారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించగా, ఆదేశాల మేరకు ఆర్డీవో కార్యాలయం నుంచి రాజయ్యకు విచారణకు హాజరు కావాలని నోటీసులు జారీ చేసినప్పటికీ, ఆయన ఇప్పటివరకు హాజరుకాలేదని వృద్ధ దంపతులు పేర్కొన్నారు.ఇదే సమయంలో చిన్న కుమారుడితో తరచూ వివాదాలు సృష్టిస్తున్నారని కూడా ఆరోపించారు.ఆస్తి ఉన్నప్పుడంతా మా పిల్లల కోసమే ఆలోచించాం... ఇప్పుడు మమ్మల్ని ఆదుకునే పరిస్థితి లేకపోవడం ఎంతో బాధగా ఉంది. అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలి" అంటూ కొలిపాక లక్ష్మి,కొమురయ్య దంపతులు కన్నీరుమున్నీరయ్యారు.

# మంచి మనసున్న నాయకుడు.. మంత్రి శ్రీధర్ బాబు

○రాజకీయ భేదాలు పక్కకు పెట్టిన మంత్రి
○ అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతిపక్ష పార్టీ నాయకుడికి మూడు లక్షల ఎల్ఓసి మంజూరు
○ నిమ్స్ లో చికిత్స పొందుతూ దురదృష్టవశాత్తు మృత్యువాత
○స్వయంగా నిమ్స్ కి వెళ్లి వారి కుటుంబానికి పరామర్శ
○ మంథనికి పార్థివ దేహాన్ని తరలించడానికి ఉచిత అంబులెన్స్ ఏర్పాటు



**మంథని, ఆగస్టు 07,(జనంసాక్షి) :** మంచి మనసున్న నాయకుడిగా మంత్రి శ్రీధర్ బాబు తన గొప్పతనాన్ని చాటుకున్నారు. రాజకీయ భేదాలు పక్కకు పెట్టిన మంత్రి శ్రీధర్ బాబు, అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతిపక్ష పార్టీ నాయకుడికి మూడు లక్షల ఎల్ఓసి మంజూరు మంజూరు చేయించగా.. నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ దురదృష్టవశాత్తు మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే మంత్రి శ్రీధర్ బాబు స్వయంగా నిమ్స్ కి వెళ్లి వారి కుటుంబానికి పరామర్శించడంతో పాటు.. మంథనికి పార్థివ దేహాన్ని తరలించడానికి ఉచిత అంబులెన్స్ సౌకర్యాన్ని సైతం ఏర్పాటు చేశారు. వివరాల్లోకి వెళితే... పెద్దపల్లి జిల్లా మంథని పట్టణానికి చెందిన మాచిడి రాము గౌడ్ అన్నయ్య మాచిడి సత్యనారాయణ గౌడ్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో గుండెకు సంబంధించిన చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం కన్నుమూశారు. సత్యనారాయణ గౌడ్ అనారోగ్య పరిస్థితిని తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఏ రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తి అనే భేదం చూడకుండా వారి చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.3 లక్షల ఎల్ ఓ సి మంజూరు చేయించారు. అంతేకాకుండా, ఆస్పత్రి సహాయకులు మహేందర్ నాథ్ యాదవ్ ద్వారా సత్యనారాయణ గౌడ్ ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఆదేశించారు. దురదృష్టవశాత్తూ చికిత్స పొందుతూ సత్యనారాయణ గౌడ్ మృతి చెందడంతో, ఈ విషాద వార్త తెలుసుకున్న మంత్రి శ్రీధర్ బాబు నిమ్స్ ఆస్పత్రికి చేరుకుని వారి పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మానవతా దృక్పథాన్ని, ప్రజల పట్ల ఆయన చూపుతున్న ఆప్యాయతను కుటుంబ సభ్యులు, స్థానికులు అభినందించారు. నిమ్స్ ఆసుపత్రి నుండి వారి స్వగ్రామమైన మంథనికి పార్థివ దేహాన్ని తరలించడానికి మంత్రి శ్రీధర్ బాబు ఉచిత అంబులెన్స్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసి పంపించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మానవతా దృక్పథాన్ని, ప్రజల పట్ల ఆయన చూపుతున్న ఆప్యాయతను కుటుంబ సభ్యులు, స్థానికులు అభినందించారు.



# చొప్పదండి రైతాంగానికి మరో శుభవార్త

○ఫలించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృషి
○నారాయణపూర్ చెరువు అభివృద్ధికి రూ.20 కోట్లు విడుదల
○భూసేకరణ కోసం మరో ముందడుగు ..
○బండ్ విస్తరణకు ప్రభుత్వ ఆమోదం



**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 7 (జనంసాక్షి) :** చొప్పదండి నియోజకవర్గ రైతాంగానికి తెలంగాణ ప్రభుత్వం మరో శుభవార్త అందించింది. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిధిలోని నారాయణపూర్ చెరువు అభివృద్ధి, బండ్ విస్తరణ పనులకు కీలకమైన భూసేకరణ కోసం ప్రభుత్వం రూ.20 కోట్ల నిధులను విడుదల చేసింది. ఈ నిధుల విడుదలతో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న నారాయణపూర్ చెరువు అభివృద్ధి పనులుమరింత వేగవంతం కానున్నాయి. ముఖ్యంగా బండ్ విస్తరణ, గ్రావిటీ కాలువ నిర్మాణం, చెరువుల ఆధునికీకరణ పనులకు వేగం చేకూరనుంది. ఈ నిధుల మంజూరుతో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేసిన నిరంతర కృషి ఫలించింది.
ఎస్వైపీ స్టేజ్?ఎఎ, ఫేజ్?ఎ కింద అమలవుతున్న
గంగాధర?వేములవాడ?స్తంభంపల్లి సాగునీటి ప్రాజెక్టులో భాగంగా ఈ నిధులను వినియోగించనున్నారు. భూ సేకరణ కోసం ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. నారాయణపూర్ చెరువు బండ్ విస్తరణ, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే పనులు, గ్రావిటీ కాలువ నిర్మాణం, అనుబంధ చెరువుల అప్‌గ్రేడేషన్, కాలువల బలోపేతం వంటి పనులు చేపట్టనున్నారు. వీటితో పాటు గంగాధర, స్తంభంపల్లి చెరువుల అప్‌గ్రేడేషన్ పనులు కూడా వేగవంతం కానున్నాయి. దీంతో వర్షాకాలంలో వచ్చే నీటిని సమర్థంగా నిల్వ చేసి అవసరమైన సమయంలో రైతులకు సాగునీరు అందించే అవకాశం మరింత మెరుగుపడనుంది. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిధిలోని నారాయణపూర్ ట్యాంక్ బండ్ నిర్మాణానికి అవసరమైన 35 ఎకరాల భూసేకరణ కోసం ప్రభుత్వం రూ.20.00 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ భూసేకరణకు సంబంధించి ఇప్పటికే ప్రాథమిక నోటిఫికేషన్ జారీ అయింది. త్వరలోనే మండలంలోని భూసేకరణ డిక్లరేషన్ సమర్పించనున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా చొప్పదండి నియోజకవర్గంలోని గంగాధర, బోయిన్‌పల్లి, కొడిమ్యాల, మల్యాల ప్రాంతాల రైతులకు ప్రధానంగా సాగునీటి లబ్ధి చేకూరనుంది. నారాయణపూర్ చెరువు కింద 49,500 ఎకరాల ప్రత్యక్ష ఆయకట్టుకు, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కింద మరో 1.00 లక్ష ఎకరాల ఆయకట్టుకు ఈ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందనుంది. ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి రంగాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ముందుకు సాగుతోందన్నారు. రైతులకు శాశ్వత సాగునీటి వసతి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, చొప్పదండి నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు నీరు అందించేలా మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు తన కృషి కొనసాగుతుందని తెలిపారు. నారాయణపూర్ చెరువు అభివృద్ధిలో భాగంగా భూసేకరణ కోసం రూ.20 కోట్ల నిధులను మంజూరు చేయడం హర్షణీయమన్నారు. ఈ నిధుల విడుదలకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.




## కరీంనగర్‌లోని జోయాలుక్కాస్ షోరూమ్"లో ఆగస్టు 7 నుండి 'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో' తో మెరిసిపోతుంది

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 7 (జనంసాక్షి) :** జోయాలుక్కాస్, ద వరల్డ్స్ ఫేవరెట్ జ్యువెలర్ ఆగస్టు 7, 2026 నుండి కరీంనగర్‌లోని షోరూంలో "బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో" తో తెలంగాణ ప్రజలను మంత్రముగ్ధులను చేయనుంది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ప్రదర్శన, వజ్రాభరణాలలో నైపుణ్యం, సొబగులు, సరికొత్త ఆవిష్కరణల అపురూప వేడుకను అందిస్తుంది.
పెళ్లిళ్ళకు వాడే అద్భుతమైన నగల సెట్‌ల నుండి నిత్యం ధరించే ఆధునిక ఆభరణాల వరకు, ఈ షోలో కాలాతీతమైన సంప్రదాయం, ఆధునికత కలగలిసిన ఆభరణాలు లభ్యమవుతాయి. ప్రతి డిజైన్ ఒక కళాఖండం, ఈ షో జరిగే పరిమిత కాలం వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని జోయాలుక్కాస్ గ్రూప్ ఛైర్మన్, ఎండీ డాక్టర్ జోయ్ అలుక్కాస్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... "బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ" షో అనేది వజ్రాల శాశ్వతమైన ఆకర్షణకు, ఆభరణాల రూపకల్పనలో మా పరిపూర్ణతకు నివాళి, తెలంగాణ మా ప్రయాణంలో ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందని, పండుగల సమయంలో జరిగే ఈ ప్రదర్శన వినియోగదారులకు అందం, ప్రత్యేకత, అత్యుత్తమ కళాత్మకతను ప్రతిబింబించే డిజైన్‌లను కనుగొనడానికి ఒక ప్రత్యేక అవకాశాన్ని అందిస్తుందన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, ప్రదర్శన సమయంలో 1 లక్ష రూపాయలు, అంతకంటే ఎక్కువ విలువైన వజ్రాభరణాలు కొనుగోలు చేసిన ప్రతి వినియోగదారుడికి ఒక ఉచిత బంగారు నాణెం లభిస్తుందని, ఇది షాపింగ్ అనుభవానికి మరింత మెరుపును జోడిస్తుందన్నారు. 'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో' ఆగస్టు 23, 2026 వరకు తెలంగాణలోని కరీంనగర్ షోరూంలో మాత్రమే జరుగుతుంది. సందర్శకులను వజ్రాల అద్భుతమైన ప్రపంచాన్ని అన్వేషించడానికి ఆహ్వానిస్తున్నామని, ఇక్కడ ప్రతి ముక్క విలాసం, ప్రేమ, కాలాతీతమైన ఆకర్షణ కథను చెబుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ అడిషనల్ డిసిపి వెంకటరమణ, డాక్టర్ భాగ్యలక్ష్మి, జోయాలుకాస్ మేనేజర్లు, సిబ్బంది, కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహిళపై లైంగిక దాడి బెదిరింపులు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు

మల్యాల ఆగస్టు 7 (జనం సాక్షి)
నూకపల్లి శివారులోని డబుల్ బెడ్‌రూమ్ కాలనీకి ఆగస్టు 3 వ తేదీన తనకు తెలిసినవారికి ఇంటికి వెళ్లిన బాధితురాలు తెలిసిన వ్యక్తితో సన్నిహితంగా ఉండడం గమనించి వీడియో తీసిన వ్యక్తులు వీడియోని సోషల్ మీడియాలో పెడతామని లైంగిక దాడి బెదిరించారని ఆగస్టు 6 తేదీ బాధితురాలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి లైంగిక దాడికి పాల్పడ్డ ఏ1 శివరాత్రి నరేష్ (38),ఎ2 గుర్రం శ్రీకాంత్ (29)నేరానికి సహకరించిన ఏ3 మారవేని మల్లేష్ (28),ఏ4 గుర్రం అంజయ్య(35) నలుగురు నిందితులను అరెస్టు చేసి న్యాయస్థానం ఎదుట హాజరు పరిచినట్లు సీఐ మాదాసు రాజ్ కుమార్ తెలిపారు. దర్యాప్తులో ఎస్సై సందీప్ మరియు పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## శ్రీసరస్వతి శిశుమందిర్ పాఠశాలలో బోనాల సంబరాలు



**భిక్కనూరు ఆగస్టు 07 (జనం సాక్షి)**:తెలంగాణ సాంప్రదాయ సంస్కృతికి ప్రతీకగా నిలిచే ఆషాడ మాసం బోనాల పండుగను భిక్కనూరు మండల కేంద్రంలో ప్రైవేటు విద్యాసంస్థ శ్రీసరస్వతి శిశు మందిర్ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు,పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో సాంప్రదాయ వస్త్రధారణలో విద్యార్థులు బోనాలు ఎత్తుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,విద్యార్థులు తెలంగాణ జానపద కళారూపాలను ప్రదర్శించి సందర్శకులను ఆకట్టుకున్నారు, బోనాల పండుగ విశిష్టత తెలంగాణ సంస్కృతి పరిరక్షణలో దాని ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు, ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బత్తుల భవాని మాట్లాడుతూ శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు భారతీయ సంస్కృతి,సాంప్రదాయాలు, నైతిక విలువలు,దేశభక్తిని పెంపొందించే విద్యను అందించడంలో ప్రత్యేక గుర్తింపు పొందిన విద్యాసంస్థ అని తెలిపారు,ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు జొన్నల ఉమారాణి, లావణ్య, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు చీకోటి వెంకటేశం,పురం రాజమౌళి,బల్యాల లక్ష్మీనారాయణ,సందు గారి రవీందర్ రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.

## ఫీజు, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలి



**బాన్సువాడ ఆగస్టు 7 (జనం సాక్షి )**బాన్సువాడ: విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీజేపీ, బీజేవైఎం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం బాన్సువాడ పట్టణంలోని రేణుక ఒకేషనల్ కళాశాలలో 'ఫీజు బకాయి.. బీజేపీ లడాయి' పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొణాల గంగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లకు సుమారు రూ.15 వేల కోట్ల బకాయిలు ఉన్నాయని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 40 లక్షల మంది విద్యార్థులు స్కాలర్‌షిప్‌లపై ఆధారపడి విద్యను కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు .ప్రభుత్వం బకాయిలు విడుదల చేయకపోవడంతో అనేక మంది విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొందరు చదువులను మధ్యలోనే నిలిపివేసే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని గంగారెడ్డి హెచ్చరించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదలయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శులు చిరంజీవి, ఉమేష్, నాయకులు భాషా, భాస్కర్ రెడ్డి, చీకటరాజు, అశ్విన్, పురుషోత్తం, సచిన్, నరేష్, పద్మ నరేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు

# ఉచిత పీడీఎస్ బియ్యం అక్రమ నిల్వపై దాడి



**కరీంనగర్ రూరల్, ఆగస్టు 7,(జనం సాక్షి)**కరీంనగర్ రూరల్ మండలం దుబ్బపల్లి గ్రామంలో ఉచిత పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి సుమారు 30 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.విశ్వసనీయ సమాచారం మేరకు కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు దుబ్బపల్లిలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా శిరిగిరి సాగర్ (27) ఇంట్లో 37 సంచుల్లో ప్రభుత్వ ఉచిత పీడీఎస్ బియ్యం నిల్వ ఉన్నట్లు గుర్తించారు. పోలీసులు చేరుకోగానే నిందితుడు పరారయ్యేందుకు ప్రయత్నించగా అదుపులోకి తీసుకు న్నారు.విచారణలో గ్రామాలు, పరిసర ప్రాంతాల్లో పేదల నుంచి తక్కువ ధరకు పీడీఎస్ బియ్యం కొనుగోలు చేసి, వాటిని తన ఇంట్లో నిల్వ చేసి ఇటుక బట్టీల్లో పనిచేసే ఇతర రాష్ట్రాల కూలీలు, పౌల్ట్రీ ఫార్ములకు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు నిందితుడు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం బియ్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించే చర్యలు చేపట్టారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని సివిల్ సప్లై శాఖకు అప్పగించనున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని దలారులకు విక్రయించవద్దని ప్రజలకు సూచించారు. అక్రమంగా పీడీఎస్ బియ్యం కొనుగోలు, విక్రయాలు నిర్వహించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# జైలు భరోను విజయవంతం చేయాలి

**బోధన్, ఆగస్టు 7 ( జనంసాక్షి )** : ఈ నెల 10వ తేదీన జరిగే జైలుభరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు జమ్మిశెట్టి శంకర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా పలు అధికారులకు శుక్రవారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశాన్ని పరిపాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం కార్మిక వర్గం పట్ల రైతాంగం పట్ల మరియు వ్యవసాయ కార్మికుల పట్ల చిత్తశుద్ధి లేని విధంగా వ్యవహరిస్తుందని అన్నారు వీరి అభివృద్ధి కోసం ఎటువంటి చర్యలు 12 సంవత్సరాలు కాలంలో తీసుకోలేదని విమర్శించారు. దేశభక్తులమని చెప్పుకోవడం తప్ప దేశ ప్రజలకు వారి అభివృద్ధికి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. కార్మికులకు కనీస వేతనాలు ఉద్యోగ భద్రత సౌకర్యాలు లేవని విమర్శించారు దేశానికి తిండి పెట్టే రైతన్న ఈరోజు గిట్టుబాటు ధర లేక నష్టపోతున్నాడని అన్నారు అలాగే పురుగు మందులు సేద్యపుమందు విపరీతమైన రేట్లకు పెంచబడ్డాయని విమర్శించారు వేరే అభివృద్ధికి ప్రభుత్వం ఏమాత్రం చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తుందని విమర్శించారు అలాగే ఈరోజు వ్యవసాయ కార్మికులు పనులు లేక అలమటిస్తున్నారని అన్నారు ఇటువంటి సందర్భంలో దేశ ప్రజల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధి లేకుండా దేశ సంపాదన అంబానీ ఆదానీలకు కట్టబెడుతుంద ని విమర్శించారు నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశాన్ని దోచి వారికి పెడుతున్నది అని అన్నారు. దేశంలో చదువుకున్నటువంటి నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం లేదని అన్నారు బొగ్గు గనులను బ్యాంకులను రైల్వేదను ఎల్ఐసి రక్షణ రంగం మొదలగు వాటిని తమ తాబేదారులకు దోచిపెట్టడమేనా దేశభక్తి అంటే అని ప్రశ్నించారు కాబట్టి ఈ నెల 10వ తేదీ సోమవారం రోజున జైలు బారో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు ప్రధానంగా దేశంలో కష్టపడి పనిచేసే కార్మిక వర్గం వ్యవసాయ కార్మిక వర్గం రైతన్నలను ఆదుకోవాలని వారికి న్యాయం చేయాలని ఈ పోరాటం జరుగుతుందని అన్నారు కాబట్టి ఈ పోరాటంలో అంగన్వాడీ టీచర్లు ,ఆయాలు, ఆశా వర్కర్లు ,గ్రామ పంచాయతీ వర్కర్లు ,మున్సిపల్ కార్మికులు ,మధ్యాహ్నం భోజన కార్మికులు, అటోవర్కర్లు, హమాలీలు, హాస్పటల్ వర్కర్లు, ఎల్ఐసి ఏజెంట్లు, ఐకెపి



వర్కర్ లు, ప్రైవేట్ స్కూల్ టీచర్లు, షాపు వర్కర్లు ,భవన నిర్మాణ కార్మికులు ,వాచ్మెన్ లో ,మొదలగు అన్ని రంగాల కార్మికులు ఈ జైల్ బరో కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వానికి నిరసన తెలియజేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి జంగం గంగాధర్, సిఐటియు నాయకులు గోవింద్ సాగర్, రైతు సంఘం నాయకులు పత్రి ఎల్లయ్య ,మరియు కాడి సాయిలు ,ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు పోశెట్టి,మొదలగువారు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పై బురదచల్లడం మానుకుని కాంగ్రెస్ హామీలు అమలు చేయాలి

**గంగాధర ఆగస్టు 7(జనంసాక్షి)**:బిఆర్ఎస్ పార్టీ పై బురదచల్లుడు మానుకొని ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తక్షణమే అమలు చేయాలని గంగాధర మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మేచినేని నవీన్ రావు డిమాండ్ చేశారు.శుక్రవారం మధురానగర్ ఎక్స్ రోడ్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నారాయణపూర్ రిజర్వాయర్ నిర్వాసితుల పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యవహరిస్తున్న తీరును ఆయనతప్పుపట్టారు .నారాయణపూర్ రిజర్వాయర్ కింద ఉన్న గ్రామం మొత్తాన్ని ముప్పు గ్రామంగా ప్రకటిస్తామని బాధితులందరికీ తగిన నష్టపరిహారం చెల్లించి ఆదుకుంటామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీనీ మరిచిపోయారని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ నాయకుల ఒత్తిడితోనే గ్రామ దళిత సర్పంచ్ భర్త ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ నీ విమర్శించడం మానుకుని ఇప్పటికైనా నారాయణపూర్ గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీనీ అమలు చేయాలన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నిస్తున్న బిఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టడం ప్రజాస్వామ్య విరుద్ధమని



విమర్శించారు.నారాయణపూర్ మాత్రమే కాకుండా నియోజకవర్గంలోని ఆయా గ్రామాలలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గర్శకుర్తిని మండలంగా చేస్తామని కుడికాలువ సమస్యను పరిష్కరిస్తామని ఇచ్చిన హామీలను కూడా ప్రభుత్వం నిలబెట్టుకోవాలని లేకుంటే ప్రజలే ప్రభుత్వాన్ని నిలదీస్తారని హెచ్చరించారు.నారాయణపూర్ గ్రామం గ్రామసభలో జరిగిన పరిణామాలకు బీఆర్ఎస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాతవాహనలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

## "ఆదివాసి సంస్కృతి, సాంప్రదాయాలను" కాపాడాలి - ఆచార్య సతీష్ కుమార్



**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 7 (జనంసాక్షి) :**
శాతవాహన విశ్వవిద్యాలయంలోని ఎస్సి, ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో "ప్రపంచ ఆదివాసీ దినోత్సవ" వేడుకలు శుక్రవారం రోజున ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియంలో అత్యంత వైభవంగా సెల్ డైరెక్టర్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. పద్మావతి అధ్యక్షతన అమరవీరులు, గిరిజన పోరాట యోధులు కొమురం భీమ్, రాంజీ గోండ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి మాట్లాడుతూ... గిరిజన సంస్కృతి, భాషలు, ఆచారాలను కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజంపై ఉందని, విద్యార్థులు వారి పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథిగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ మాట్లాడుతూ... ప్రకృతి పరిరక్షణలో, సాంప్రదాయ విజ్ఞానాన్ని కాపాడటంలో ఆదివాసీల పాత్ర అమూల్యమైనదని, గిరిజన విద్యార్థులకు ఉన్నత విద్య, పరిశోధనలు, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించినప్పుడే నిజమైన సామాజిక వికాసం సాధ్యమవుతుందని అన్నారు. శాతవాహన విశ్వవిద్యాలయం ఎల్లప్పుడూ వెనుకబడిన, గిరిజన విద్యార్థుల సంక్షేమం, అభ్యున్నతికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.విశిష్ట అతిథిగా డాక్టర్ డి. హరికాంత్ వైస్ ఛాన్సలర్ ఓఎస్డీ మాట్లాడుతూ... విశ్వవిద్యాలయంలో గిరిజన విద్యార్థుల పురోగతికి, వారి ఆచారాలు సంస్కృతిని కాపాడి వారికి రాజ్యాంగబద్ధమైన అవకాశాలు కల్పించడానికి పరిపాలనాపరంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.
ప్రత్యేక అతిథులు డాక్టర్ ఎన్. వి. శ్రీరంగ ప్రసాద్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... గిరిజన యువతలో వ్యాపార, ఆర్థిక స్వయం సమృద్ధి సాదించాలన్నారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమాకాంత్ మాట్లాడుతూ... ఆదివాసీల జీవనశైలిలోని పర్యావరణ అనుకూల విధానాలను మనము తెలుసుకొని వాటిని గౌరవించాలని అన్నారు. అసిఫాబాద్ సిర్పూర్ డివిజన్లోని కొలం తెగ కళాకారుల గుస్సాడీ బృందం విశ్వవిద్యాలయానికి విచ్చేసి తమ సాంప్రదాయ నృత్యంతో విద్యార్థులకు వారి ఆచార వైభవాలను గురించి తెలియజేయడం ఈ కార్యక్రమంలో కోసమెరుపు. విశ్వవిద్యాలయాలలోని వివిధ విభాగాలలోని ఆదివాసి వివిధ తెగలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు తమంతము పరిచయం చేసుకొని తమ తెగ,ఆచారాలు వాటి వ్యవహారాలు వాటి సంస్కృతి సాంప్రదాయాల గురించి అందరు విద్యార్థులకు సభాముఖంగా వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధ్యాపకులు డా. సరసిజ, డా. మునావర్, డా. శ్రీవాణి, డా. యశ్వంత్ అధ్యాపకేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు ఆదివాసి అన్ని తెగల విద్యార్థులు కలసి పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.




# గ్రామ సభలో గందరగోళానికి గ్రామ సమస్యలు పరిష్కరించాలి..



**రాయికల్ ఆగస్టు7 జనం సాక్షి:**
రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామ పంచాయతీ అవరంలో గ్రామ సర్పంచ్ ఎంభారీ గౌతమి వెంకటేష్, పాలకవర్గం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామాభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారంపై చర్చించారు. గ్రామంలో చేపట్టాల్సిన సిసి రోడ్ల నిర్మాణం, మురికి కాలువల పూడికతీత, తాగునీటి, గృహజ్యోతి, సరఫరా మరియు వీధి దీపాల నిర్వహణ వంటి పలు అంశాలపై గ్రామస్థులు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు.

**గ్రామ సభలో గందరగోళానికి కారణాలు**
ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత లోపించడం, అర్హులకు అన్యాయం జరగడం, మౌలిక వసతుల సమస్యలపై అధికారులను నిలదీయడం. అనర్హులకు లబ్ధి చేకూర్చడం, పథకాల మార్గదర్శకాలపై ప్రజలకు అధికారులకు మధ్య స్పష్టత లేకపోవడంతో సమావేశాలు ఉద్రిక్తంగా మారుతున్నాయి.

**మౌలిక వసతులు**
డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం, రోడ్లు దెబ్బతినడం, తాగునీటి కొరత వంటి స్థానిక సమస్యలపై అధికారులను నిలదీయడం జరిగింది.అధికారుల మధ్య ప్రతిష్టంభనసమస్యలపై స్పష్టమైన హామీలు రాకపోవడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ×గ్రామస్తుల ఆవేదన అధికారుల సమాధానాలతో సంతృప్తి చెందకపోవడం వల్ల సభలు గందరగోళంగా మారుతున్నాయి. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది సమన్వయంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.

# నకిలీ రసీదు తయారు చేసిన నిందితుల అరెస్ట్




**మల్యాల ఆగస్టు 7 (జనం సాక్షి)**
సర్వాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఇంటి పన్ను నకిలీ రసీదు తయారు చేసిన ఘటన పై కార్యదర్శి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులునిందితులు ఆకుల నాగేష్ (ఏ1),బసోజి అనిల్ (ఏ 2),అరుణ్ (ఏ 3) ప్రభుత్వ గ్రామ పంచాయతీ ఇంటి పన్ను రసీదును నకిలీగా తయారు చేసి, ప్రభుత్వ అధికారుల సంతకాలు,అధికారిక రబ్బర్ స్టాంపులు, ముద్రలను అక్రమంగా కలిగి ఉండి వాటినతో నకిలీ ప్రభుత్వ రసీదును తాయారు చేసినట్లుగా గుర్తించారు. ముగ్గురిలో లో అకుల నాగేష్,బసోజి అనిల్ ఇద్దరినీ అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరు పరిచి రిమాండ్ కు పంపినట్లు మరో నిందితుడు పరారిలో ఉన్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు.

# ముల్కనూర్ మోడల్ స్కూల్లో వైభవంగా ముందస్తు 'బోనాల' సంబరాలు..

## ఆకట్టుకున్న పోతరాజుల విన్యాసాలు..

## విద్యార్థుల జానపద నృత్యాలు..



**చిగురుమామిడి ఆగస్టు 07 (జనం సాక్షి):**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం పరిధిలోని ముల్కనూర్ తెలంగాణ మోడల్ స్కూల్‌లో తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన 'బోనాల' సంబరాలు అత్యంత వైభవంగా,ఆధ్యాత్మిక సాంస్కృతిక ఉత్సాహాల నడుమ ముందస్తుగా నిర్వహించబడ్డాయి.పాఠశాల ఆవరణ అంతా పండుగ శోభతో కళకళలాడింది.

**సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్న విద్యార్థులు**
ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి, పసుపు, కుంకుమ, వేపమండలతో అలంకరించిన బోనాలను తలపై ధరించి పాఠశాల ఆవరణలో శోభాయాత్రగా తరలివచ్చారు.మరోవైపు, విద్యార్థులు పోతరాజుల వేషధారణలో చేసిన నృత్యాలు,డప్పు చప్పుళ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పోతరాజు వేషధారణతో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ మైమరిపించాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించిన జానపద గేయాలు,నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి.?ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ మాట్లాడుతూ?" తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు మరియు గ్రామీణ ఆచారాలకు బోనాల పండుగ ఒక నిదర్శనమన్నారు.భావి భారత పౌరులైన విద్యార్థులకు మన విశిష్ట సంస్కృతిపై అవగాహన కల్పించడం, దానిని తదుపరి తరాలకు అందించడం మన అందరి బాధ్యతన్నారు.పాఠశాల స్థాయిలోనే ఇలాంటి వేడుకలు జరపడం వల్ల పిల్లల్లో సాంస్కృతిక స్పృహ,సమాజం పట్ల గౌరవం పెరుగుతాయన్నారు.పాఠశాల ఉపాధ్యాయులు, నూతన ఉత్సాహంతో కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులను అభినందించారు. ఈ సంబరాలలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,ఉపాధ్యాయేతర సిబ్బంది,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారన్నారు.

# పోలీస్ వారి హెచ్చరిక




**కథలాపూర్ ఆగస్టు 7 (జనం సాక్షి)**
కథలాపూర్ మండల పరిధిలోని ప్రజలకు కథలాపూర్ పోలీసుల తరఫున తెలియజేయునది ఏమనగా, ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లైన వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, షేర్‌చాట్ తదితర సామాజిక మాధ్యమాలు మరియు ఇతర యాప్‌లలో ఎటువంటి వ్యక్తి, వర్గం లేదా సమాజాన్ని కించపరిచే విధంగా, అవమానించేలా, రెచ్చగొట్టే విధంగా లేదా ఇతరులకు ఇబ్బంది కలిగించేలా పోస్టులు, ఫోటోలు, వీడియోలు, మెసేజ్‌లు లేదా కామెంట్లు చేయడం, షేర్ చేయడం, ఫార్వర్డ్ చేయడం చేయరాదని హెచ్చరించారు.ఇలాంటి అభ్యంతరకరమైన, రెచ్చగొట్టే లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పోస్టులను సృష్టించిన వారిపైనే కాకుండా, వాటిని ఉద్దేశపూర్వకంగా షేర్/ఫార్వర్డ్ చేసే వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయబడతాయి.కావున ప్రజలందరూ సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, ఇతరుల మనోభావాలను దెబ్బతీసే లేదా సమాజంలో అశాంతికి దారితీసే ఎటువంటి సమాచారాన్ని పోస్ట్ చేయడం, షేర్ చేయడం లేదా ఫార్వర్డ్ చేయడం చేయవద్దని కథలాపూర్ ఎస్ఐ. రవికిరణ్ తెలియజేయడం జరిగింది.

## మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా బోనాల వేడుకలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 7 (జనం సాక్షి )మున్సిపల్ వాటర్ వర్క్స్, శానిటేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్పు ఉమారాణి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి ఆశీస్సులతో కామారెడ్డి పట్టణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు చైర్‌పర్సన్ తెలిపారు. భక్తిశ్రద్ధలతో బోనాల వేడుకలను నిర్వహించిన మున్సిపల్ వాటర్ వర్క్స్, శానిటేషన్ సిబ్బందిని చైర్‌పర్సన్ అభినందించారు.పట్టణ ప్రజలకు నిరంతరం సేవలందిస్తూ, తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్న మున్సిపల్ సిబ్బంది సేవలను ఈ సందర్భంగా చైర్‌పర్సన్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్పర్సన్ కాసార్ల గోదావరి స్వామి, కౌన్సిలర్ కాళ్ళ గణేష్, మున్సిపల్ అధికారులు, వాటర్ వర్క్స్, శానిటేషన్ సిబ్బంది మరియు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట ఆదర్శ పాఠశాల, కళాశాలలో ఘనంగా బోనాల వేడుకలు




నిజాంసాగర్, ఆగస్టు 7 (జనం సాక్షి): నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో భాగంగా బోనాల వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థి, విద్యార్థినులకు బోనాల పండుగ విశిష్టత, తెలంగాణ ఆచార సంప్రదాయాల ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు వివరించారు. అనంతరం విద్యార్థులు వివిధ దేవతల వేషధారణలో, పోతురాజు రూపంలో అలరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో పాఠశాల ఆవరణ పండుగ వాతావరణాన్ని తలపించింది.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కార్తిక సంధ్య, వైస్ ప్రిన్సిపాల్ సాయిబాబా, అధ్యాపకులు రవీందర్రావు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, వారసత్వాన్ని భావితరాలకు చేరవేయడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలకపాత్ర పోషిస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

# ప్రతీ శుక్రవారం తప్పనిసరిగా ఫ్రైడే - డ్రై డే పాటించండి

ముస్తాబాద్ ఆగస్టు 07( జనం సాక్షి )ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామ పంచాయతీ కార్యాలయం(గ్రామ ప్రజలందరికీ ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించడమే మన ముఖ్యాశయమని, అందుకోసం ప్రతీ శుక్రవారం 'ఫ్రైడే డ్రై డే' గా పాటించాలని గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. వర్షాకాలం, వాతావరణ మార్పుల నేపథ్యంలో దోమల వల్ల వ్యాపించే డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరి అని పేర్కొన్నారు.ప్రజలు పాటించాల్సిన ముఖ్యమైన నియమాలుపాత నీటిని పారబోయాలి ఇంట్లో, ఇంటి పరిసరాల్లో ఉన్న నీటి తొట్టెలు, కూలర్లు, పూల కుండీలు, డ్రమ్ములు మరియు పాత టైర్ లపై పేరుకుపోయిన నీటిని శుక్రవారం రోజున పూర్తిగా ఖాళీ చేసి ఆరబెట్టాలి.నీటి నిల్వలు లేకుండా చూడాలి ఉపయోగించని టైర్లు, కొబ్బరి బొండాలు,ఖాళీ సీసాలలో నీరు చేంకుండా జాగ్రత్త వహించాలి .పరిశుభ్రత పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలి.నీటి పాత్రలపై మూతలు తాగునీటి పాత్రల పై నీటి తొట్టెలపై తప్పని సరిగా మూతలు ఉంచాలి. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందనే విషయాన్ని గుర్తించి, గ్రామపంచాయతీ చేపడుతున్న పారిశుధ్య కార్యక్రమాలకు ప్రజలందరూ సహకరించి, ప్రతీ శుక్రవారం 'డ్రై డే' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు



అఫీజా, రేఖ, ఆశా వర్కర్లు కల్పన, మాధవి, లావణ్య, గ్రామస్తులు పాల్గొన్నారుఇట్లు, పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్ సర్పంచ్, గ్రామ పంచాయతీ.

# మట్టి రోడ్డుపై వరి నాట్లు వసిన బిజెపి నాయకులు

ముస్తాబాద్ ఆగస్టు 07( జనం సాక్షి)మాటల్లో చెప్పడం కాంగ్రెస్‌కు అలవాటు. చేతల్లో చూపించడం బీజేపీ నాయకులకు ప్రజాక్షేత్రంలో బాధ్యత, బీజేపీ ముస్తాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు సొల్ల క్రాంతికుమార్ మాట్లాడుతూ ముస్తాబాద్ పట్టణం నందు దుబ్బాక వెళ్లే రహదారి ఏర్పాటుకు మంజూరు అయినా డబల్ రోడ్ వెంటనే ఏర్పాటు చేయాలనీ నిరసన తెలపడం జరిగింది.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్నా. రోడ్ల పరిస్థితి మాత్రం అంగుళం కూడా మారలేదు. ప్రజలు పన్నులు కడుతోంది రోడ్లపై ప్రయాణించడానికా లేక గుంతల్లో ప్రయాణించి ప్రాణాలు కోల్పోవడానికా వినూత్న నిరసన కళ్ళు తెరవని ప్రభుత్వంఅధ్వానంగా తయారైన రోడ్లు, మోకాళ్ళ



లోతు గుంతలతో ప్రయాణికులు పడుతున్న నరకయాతనపై భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.నిత్యం వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్న రోడ్డు గుంతల్లోనే వరి నాట్లు వేసి వినూత్నంగా తమ ఆవేదనను, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసించారు ఈ రోడ్లు ప్రయాణానికి పనికిరావ. కేవలం పంటలు పండించుకోవడానికి మాత్రమే పనికొస్తాయని పరిపాలనా విఫలాన్ని ఎండగట్టారు.

# ప్రజా సమస్యలకై సిపిఐ ఆగస్టు 6 నుండి 14 వరకు పాదయాత్ర

మెట్‌పల్లి, ఆగస్టు 7(జనం సాక్షి )కేంద్ర ప్రభుత్వము అవలంబిస్తున్న నయా పాసిస్టూ విధానాలను తిప్పికొట్టేందుకు ప్రజలంతా సంఘటితం కావాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జగిత్యాల జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం తెలిపారు.శుక్రవారం రోజున మెట్పల్లిలోని బస్సు డిపో వద్ద నుండి కొత్త బస్టాండ్ వరకు పాదయాత్ర చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ తిరోగమన విధానాలతో దేశ సామాజిక రాజకీయ ఆర్థిక పరిస్థితులు నిత్యము దిగజారుతున్నాయని వారన్నారు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆగస్టు 6 నుండి 14 వరకు ప్రజా సమస్యలపై పాదయాత్రలు నిర్వహిస్తున్నది సెప్టెంబర్ 1 బద్లావు జరూరి హై చలో ఢిల్లీ ర్యాలీ పాదయాత్రలకు సంబంధించి ఈ సందర్భంగా స్వాతంత్రం తరువాత భారతదేశ చరిత్రలోనే అత్యంత ప్రజా వ్యతిరేక కార్పొరేట్ సామ్రాజ్యవాద అనుకూల మతతత్వ నిరంకుశ అవినీతి బాహ్యమైన పరిపాలనను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వము కొనసాగిస్తున్నదని వారన్నారు ఈ నేపథ్యంలో ధరల పెరుగుదలను అరికట్టడం ద్రవ్యోల్బణం నియంత్రణ కనీస మద్దతు ధరకు చట్టపరమైన హామీ నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన కార్మిక హక్కుల పరిరక్షణ మహిళా రిజర్వేషన్ల చట్టం తక్షణమే అమలు సార్వత్రిక ప్రభుత్వ



విద్య ఆరోగ్య సంరక్షణ వ్యవస్థల బలోపేతం దళితులు ఆదివాసీలకు సామాజిక న్యాయము సాధన లక్ష్యంగా సిపిఐ ఆధ్వర్యంలోని జగిత్యాల జిల్లాలోని ప్రతి గ్రామము పట్టణము నగరాల్లో ఈనెల 6 నుండి 14వ తేదీ వరకు ప్రచార పాదయాత్రలు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు దేశవ్యాప్తంగా ప్రజలను ఏకతాటిపైకి తీసుకురావడానికి బద్లావు జరూరి హై నినాదంతో సెప్టెంబర్ ఒకటవ తేదీన న్యూఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో భారీ ర్యాలీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని చెప్పారుఈ కార్యక్రమంలో జిల్లా ఏఐటీయూసీ అధ్యక్షులు సభ్యులు సుతారి రాములు మెట్పల్లి పట్టణ సిపిఐ కార్యదర్శి ఎండి ఉస్మాన్ మహిళా సిపిఐ నాయకులు కొక్కుల శాంత, ఎన్నం రాధా, ఈన ఫిర్దోస్, అందే వంశీకృష్ణ, పోశెట్టి ,మల్లాపూర్ రాజన్న, తిప్పర్తి రమేష్ తదితర సిపిఐ కార్యకర్తలు కార్మికులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

# విద్యార్థుల ఫీజురియంబస్మెంట్ త్వరగా విడుదల చేయాలి



**ధర్మపురి జగిత్యాల జిల్లా ఆగస్టు 07/8(జనంసాక్షి)** :ఈరోజు భారతీయ జనతా యువమోర్చా అధ్యక్షులు కుండే గణేష్ జి ధర్మపురి వచ్చిన సందర్భంగా బీజేవైఎం పట్టణ అధ్యక్షులు మండలోజు సురజ్ ఆధ్వర్యంలో స్థానిక హరిత హోటల్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర బీజేవైఎం అధ్యక్షులు కుండే గణేష్ మాట్లాడుతూ, విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్నటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గద్దె దించే వరకు పోరాడుతామని విద్యార్థి నాయకుడిగా రాజకీయాల్లోకి వచ్చినటువంటి రేవంత్ రెడ్డి ఇప్పుడు విద్యార్థులపై ఇష్టానుసారంగా మాట్లాడితే చూస్తూ ఊరుకోనేది లేదని హెచ్చరించారు, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ డబ్బులు విద్యార్థులకు చెల్లించాల్సిన బకాయిలు తెచ్చే విధంగా ముఖ్యమంత్రిపై ఒత్తిడి తేవాలని విద్యార్థుల జీవితాలతో ఆడుకోవాలని చూస్తే ఊరుకునేది లేదని అన్నారు, విద్యార్థులకు చెల్లించాల్సిన 15 వేల కోట్ల బకాయిలను చెల్లించాలని వెంటనే చెల్లించాలని లేనియెడల మంత్రుల కార్యాలయాల ముట్టడితో చలో సెక్రటేరియట్ మరియు కాంగ్రెస్ నాయకులను హెచ్చరించడం జరిగింది, అనంతరం స్థానిక శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన దర్శనం చేసుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి వంశీధర్ రెడ్డి, జగిత్యాల జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, కార్యదర్శి బెజ్జారపు లవన్, ధర్మపురి పట్టణ బిజెపి అధ్యక్షులు గాజు భాస్కర్, ప్రధాన కార్యదర్శి తిరుమందాస్, సత్యనారాయణ, బీజేవైఎం జిల్ల నాయకులు సోమిశెట్టి శివ సాయి, ఆనందాస్ నవీన్ ,జిల్లా బీజేపీ ధార్మిక శాఖ జిల్ల కో కన్వీనర్ కలుకోట రాజు, పట్టణ కన్వీనర్ ముత్యపు రాధిక, కన్వీనర్ మరియల అనూష, కొత్తపెల్లి కిషన్, పాత నాగరాజు, బాకీ అనిల్, కొత్తకొండ రాజు , త్రిశాంక్, విశాల్, వినయ్, సాయి, ఆదర్శ్ సోషల్ మీడియా కన్వీనర్ కాశెట్టి హరీష్ తదితర కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# చిన్న వాల్గొట్‌లో ఇంటింటికీ బీమా అవగాహన.. ఖాతాదారులకు ఆర్థిక భరోసా



**సిరికొండ, ఆగస్టు 7 (జనం సాక్షి):** ప్రతి ఖాతాదారునికి బీమా రక్షణ కల్పించాలనే లక్ష్యంతో పెద్ద వాల్గొట్ తెలంగాణ గ్రామీణ బ్యాంకు శాఖ మేనేజర్ నారాయణ ఆధ్వర్యంలో సిరికొండ మండలంలోని చిన్న వాల్గొట్ గ్రామంలో ప్రత్యేక బీమా అవగాహన, నమోదు కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఖాతాదారునికి బీమా అవసరాన్ని వివరించాలనే ఉద్దేశంతో ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ అధికారులను చిన్న వాల్గొట్ గ్రామానికి తీసుకువచ్చి, ఖాతాదారుల ఇళ్లకు వెళ్లి బీమా పథకాల ప్రయోజనాలను వివరించారు. అనంతరం ఖాతాదారుల ఆర్థిక స్థోమతకు అనుగుణంగా ఎస్‌బీఐ జనరల్ బీమా, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన వంటి పథకాలలో నమోదు చేయించారు. ఈ సందర్భంగా బ్యాంకు శాఖ మేనేజర్ నారాయణ మాట్లాడుతూ, ప్రతి కుటుంబానికి బీమా ఒక ఆర్థిక రక్షణ కవచం లాంటిదని తెలిపారు. అనుకోని ప్రమాదాలు, కుటుంబ యజమాని మరణం వంటి పరిస్థితుల్లో బీమా ద్వారా కుటుంబానికి ఆర్థిక సహాయం అందుతుందని వివరించారు. తక్కువ మొత్తంలో ప్రీమియం చెల్లించడం ద్వారా పెద్ద మొత్తంలో భద్రత పొందవచ్చని, ప్రతి అర్హుడైన ఖాతాదారుడు తప్పనిసరిగా బీమా పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. కొన్ని సంవత్సరాల క్రితం బ్యాంకులో ఖాతాలు తెరిచిన చాలామంది ఖాతాదారులకు బీమా పథకాలపై సరైన అవగాహన లేకపోవడంతో ఇప్పటివరకు బీమా చేసుకోలేకపోయారని, అలాంటి వారిని గుర్తించి వారి ఇళ్ల వద్దకే వెళ్లి బీమా అవసరాన్ని వివరించడం అభినందనీయమని ఖాతాదా రులు తెలిపారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకు ద్వారా కేవలం పొదుపు ఖాతాలు, రుణ సేవలు మాత్రమే కాకుండా ప్రజలకు ఆర్థిక భద్రత కల్పించే వివిధ సంక్షేమ పథకాలను కూడా చేరువ చేస్తున్నామని మేనేజర్ నారాయణ తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రతి అర్హుడైన ఖాతాదారునికి బీమా రక్షణ కల్పించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఖాతాదారులు తమ బ్యాంకు ఖాతాలకు ఆధార్, మొబైల్ నంబర్, నామినీ వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, బీమా క్లెయిమ్ సమయంలో ఈ వివరాలు ఎంతో ఉపయోగ పడతాయని సూచి ంచారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ నారాయణ, ఎస్‌బీఐ జనరల్ బీమా అధికారులు అభిరామ్, ప్రీతమ్, గోల్డ్ అప్రైజర్ బాబు ప్రసాద్, తో పాటు బ్యాంకు ఖాతాదారులు పాల్గొన్నారు. బీమాపై అవగాహన కల్పించి, ఖాతాదారుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే విధంగా కార్యక్రమం నిర్వహించిన బ్యాంకు మేనేజర్ నారాయణకు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు

# చిన్నప్పుడు చదువుకున్న పాఠశాలకు అభివృద్ధి పనులు ప్రారంభించిన తన్నీరు నర్సింగరావు



**ముస్తాబాద్ ఆగస్టు 07( జనం సాక్షి )** చిన్నప్పుడు చదువుకున్న పాఠశాల విద్యాభ్యాసం చేసి విదేశాలలో ఉంటూ. సొంత గ్రామం పోతుగల్ గ్రామ నివాసులు తన్నీరు నర్సింగరావు చిన్నప్పుడు చదువుకున్న పాఠశాలకు గుర్తుండే విధంగా అభివృద్ధి చేయాలనే ఒక సంకల్పంతో సిసి రోడ్డు, భవనాలకు రిపేర్ చేయించి రంగులు వేయిస్తున్నారు. టేబుళ్లు కుర్చీలు వివిధ రకాల ఆట వస్తువులు పాఠశాలకు అందిస్తున్నారు. చిన్నప్పుడు తరగతి గదుల్లో కూర్చున్న ఫ్లష్బ్యా సుకుంటూ నెమరు వేసుకుంటూ తోటి మిత్రులతో ఉన్నటువంటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ నెమరేసుకున్న నర్సింగరావు. పోతుగల్ గ్రామంలో రెండు పాఠశాలలకు సి సి రోడ్లు వేయించి వివిధ రకాల పరికరాలు అందిస్తూ ప్రభుత్వ పాఠశాలను ఎంతో అభివృద్ధి చేయిస్తున్నారు. ఆయన చేసినటువంటి అభివృద్ధి పనులను చూసి గ్రామ సర్పంచ్ పెద్ది గారి యాదమ్మ శ్రీనివాస్ ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి సొంతంగా డబ్బులు ఖర్చు పెట్టి ఇంత అభివృద్ధి చేయడం మా పాఠశాల విద్యార్థులు అదృష్టంగా మేము భావిస్తున్నాం అన్నారు. ఈ పనులు ఒక నెలలోనే పూర్తి అవుతాయని సర్పంచి పెద్దగా యాదమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేష్మ సుల్తాన్, మామిండ్ల విట్టల్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు

## వకీల్‌పల్లి గనిని సందర్శించిన ఆర్జీ-2 జీఎం




**8వ కాలనీ (జనంసాక్షి)ఆగస్టు 7:** ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ శుక్రవారం వకీల్‌పల్లి గనిని సందర్శించారు. ఈ సందర్భంగా గని అధికారులు జీఎంకు ఘనంగా సన్మానం చేశారు. అనంతరం జీఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థ అభివృద్ధితో పాటు భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి కార్మికుడు భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ ప్రమాద రహిత వాతావరణంలో విధులు నిర్వహించాలని అన్నారు. బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను తప్పక సాధించాలని, నాణ్యమైన ఉత్పత్తిని సాధిస్తూ సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఉత్పత్తితో పాటు కార్మికుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గని ఏజెంట్ నెహ్రూ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సత్యనారాయణ, గని మేనేజర్ మల్లేష్, ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ బొంతరాజు, అధికారులు, ఇంజనీర్లు, సూపర్‌వైజర్లు, కార్మిక ప్రతినిధులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**ఇల్లందకుంట, ఆగస్టు 7 (జనం సాక్షి)** ఏఐకేఎస్, సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘాల పిలుపులో భాగంగా ఈ నెల 10న కరీంనగర్‌లో నిర్వహించనున్న జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము. మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీల హక్కులను కాలరాస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని తీవ్రంగా విమర్శించారువ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే విద్యుత్ సంస్కరణలను వెంటనే ఉపసంహరించుకోవాలని, కార్మికుల హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, రైతులు, వ్యవసాయ కూలీల జీవనోపాధిని దెబ్బతీసే చట్టాలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాల కారణంగా రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని, కార్మికులు ఉపాధి భద్రత కోల్పోతున్నారని, వ్యవసాయ కూలీలు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు 10న కరీంనగర్‌లో జరిగే జైలు భరో కార్యక్రమంలో రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు భారీ సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక పంపాలని నాయకులు పిలుపునిచ్చారు. కొత్తూరు మల్లయ్య, కండే రాజయ్య, నరేష్, తిరుపతి, రమేష్, పాల్గొన్నారు

## అచ్చంపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫాంల పంపిణీ



**నిజాంసాగర్, ఆగస్టు 7:(జనంసాక్షి** నిజాంసాగర్ మండలం అచ్చంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (వీర్రాలా)లో విద్యార్థుల క్రీడా ప్రతిభను ప్రోత్సహించే ఉద్దేశంతో స్పోర్ట్స్ యూనిఫాంల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. "మన కోసం మనం" సేవా సమితి వ్యవస్థాపకులు శ్రీ పట్లోల కిషోర్ కుమార్ విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫాంలను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బాన్సువాడ ఆర్డీఓ రవీందర్ రెడ్డి విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. పాఠశాల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న పట్లోల కిషోర్ కుమార్ సేవలను ప్రత్యేకంగా ప్రశంసించారు. అనంతరం గ్రామస్తులు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంకు లక్ష్మయ్య, ఎంపీడీవో శివకృష్ణ, ఎంఈవో వై. తిరుపతి రెడ్డి, కాంప్లెక్స్ హెచ్ఎం వెంకట్రామిరెడ్డి, ఎస్ఐ శివకుమార్, ఉపసర్పంచ్ రవీందర్ వార్తలు పంపి, ప్రధానోపాధ్యాయులు డి. లాల్ సింగ్, ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు. ఇదే సందర్భంగా రోటరీ క్లబ్ పాఠశాలకు అందించిన 30 డ్యూయల్ డెస్క్ బెంచీలను ఆర్డీఓ పరిశీలించారు. విద్యార్థుల సౌకర్యార్థం బెంచీలు అందించిన రోటరీ క్లబ్ సభ్యులకు ఫోన్ ద్వారా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి దాతలు, సేవా సంస్థలు అందిస్తున్న సహకారం ఆదర్శనీయమని పలువురు అభిప్రాయపడ్డారు.

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు



**గంగాధర ఆగస్టు 7(జనంసాక్షి** )మండలంలోని. గర్శకుర్తి గ్రామంలో స్థానిక పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఉన్న నేతన్న విగ్రహాన్ని పూలతో అలంకరించి పద్మశాలి నాయకులు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిందం ఆంజనేయులు, వస్త్రోత్పత్తి వ్యాపారుల సంఘం అధ్యక్షుడు అలువాల విఠోభ మాట్లాడుతూ సమాజంలో నేతాకార్మికులు, పద్మశాలీల పాత్ర ఎంతో కీలకం అన్నారు. నేతన్న తయారు చేస్తున్న గుడ్డ ఉత్పత్తి ద్వారే ప్రతి వ్యక్తి వస్త్రధారణ ధరించగలుగుతున్నారని అన్నారు. వస్త్రోత్పత్తి వెనుక నేతన్న పడుతున్న శ్రమ విలువ కట్టలేనిదన్నారు. ప్రతి ఏడాది జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటూ నేతన్న విలువలను గుర్తు చేసుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి చిందం రాజమౌళి, గర్శకుర్తి గ్రామ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి అలువాల రాజేశం, కోశాధికారి చిందం శేఖర్, పద్మశాలి సంఘం మండల నాయకులు చిప్ప చక్రపాణి, అలువాల తిరుపతి, అన్నల్ దాస్ వెంకటాద్రి, వస్త్రోత్పత్తి వ్యాపారుల సంఘం ప్రధాన కార్యదర్శి అన్నల్ దాస్, శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గుండా రాజేశం, చిందం సత్యనారాయణ, కోశాధికారి బొల్లబత్తి నగేష్, గ్రామ కార్మిక సంఘం అధ్యక్షుడు అలువాల శ్రీశైలం, నారాయణతోపాటు పద్మశాలి సంఘం, కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# గన్నేరవరంలో అణగారిన కుటుంబంపై అహంకార దాడి

**గన్నేరువరం, ఆగస్టు 07 (జనంసాక్షి)**:గన్నేరవరం మండల కేంద్రంలో చోటుచేసుకున్న భూవివాదం, కులాహంకార వేధింపులు ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో తీవ్ర కలకలం రేపుతున్నాయి. తాతముత్తాతల కాలం నుంచి సుమారు వంద సంవత్సరాలుగా అదే ప్రాంతంలోని నివాసముంటున్న ఎస్టీ ఎరుకల కులానికి చెందిన కుర్ర మనీషా –భర్త హరీష్ నిరుపేద కుటుంబంపై స్థానిక పెత్తందార్లు సాగిస్తున్న అరాచకాలు హద్దు మీరుతున్నాయి. జీవనాధారమైన గూడును, వందేళ్ల స్థలాన్ని లాక్కోవడానికి జరుగుతున్న ఈ కుట్రపై శుక్రవారం ప్రజా సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. భూమికి వందేళ్ల చరిత్ర – పత్రాలు ఉన్నా వేధింపులు:గత వంద సంవత్సరాలుగా (తాత ముత్తాతల కాలం నుంచి) సర్వే నంబర్ 18లోని సుమారు 18 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆనుకుని నివాసముంటున్న ఈ కుటుంబానికి సంబంధించిన భూమి పత్రాలు, కాగితాలు ఉన్నప్పటికీ స్థానికంగా ఉండే కొందరు పెత్తందార్లు కక్ష కట్టారు. వీఓ బిల్డింగ్ వివాదం – కక్ష సాధింపు: వీఓ బిల్డింగ్ నిర్మాణం కోసం గతంలో సదరు బాధితుడి స్థలాన్ని బలవంతంగా ఇవ్వాలని డిమాండ్ చేయగా.. అతను ఒప్పుకోలేదన్న ఒకే ఒక్క కారణంతో ఆ కుటుంబంపై స్థానికులు కక్ష పెంచుకున్నారు. రాత్రివేళ మా ఇంటిపై దాడులు – కులాహంకార బహిష్కరణ:ఒక రోజు రాత్రి సమయంలో బాధితుడిపై భౌతిక దాడికి దిగడమే కాకుండా, గ్రామం నుంచి బహిష్కరిస్తామని, ఊళ్లో తిరగనివ్వమని, ప్రాణాలు తీస్తామని మోటు మాటలతో కుటుంబ సభ్యులను బెదిరింపులకు పాల్పడుతున్నారు. వారి కుల వృత్తిని సైతం అడ్డుకుంటూ తీవ్రమైన కుల వివక్ష చూపుతున్నారు. అధికారుల ఉదాసీనత ప్రభుత్వం ప్రకారం మూడు సంవత్సరాలు భూమిలో ఉంటే పట్టా ఇవ్వాల్సి ఉండగా, వందల ఏళ్లుగా ఉంటున్న ఈ ఎస్టీ కుటుంబానికి ఇప్పటివరకు పట్టాలు ఇవ్వకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. బాధితులు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసినా, రక్షణ కల్పించాల్సిన పోలీస్, రెవెన్యూ యంత్రాంగం ఉదాసీనంగా వ్యవహరిస్తూ భయాందోళనకు గురిచేస్తోంది. న్యాయం జరగకపోతే పెద్ద ఎత్తున ఆందోళన:ఈ ఘటనపై బహుజన కార్మిక సంఘ రాష్ట్ర అధ్యక్షులు కన్నం లక్ష్మణ్ – వ్యవసాయ కార్మిక సంఘం కరీంనగర్ జిల్లా నాయకులు మాతంగీ శంకర్ తీవ్రంగా స్పందించారు. బాధితుల కుటుంబానికి వెంటనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, సమగ్ర సర్వే నిర్వహించి పూర్తి స్థాయి హక్కులు కల్పించాలీ. వారిపై ఎస్సి ఎస్టీ కేసులు చేయాలనీ డిమాండ్ చేశారు. స్థానిక ఎస్సై, సీఐ, ఏసీపీ, సీపీ అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు పూర్తి రక్షణ కల్పించాలని హెచ్చరించారు. లేనిపక్షంలో దళిత, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాలను ఏకం చేసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని, ఆందోళనలను తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు.



# పరిసరాల పరిశుభ్రతతోనే సీజనల్ వ్యాధుల నివారణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 7 (జనం సాక్షి** )జిల్లా కేంద్రంలోని 32వ వార్డులో శుక్రవారం నిర్వహించిన 'ఫ్రైడే--డ్రైడే' కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డులోని పలు వీధుల్లో పర్యటించి పరిసరాల పరిశుభ్రతను పరిశీలించడంతో పాటు, ప్రజలకు సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చైర్‌పర్సన్ సూచించారు. నిల్వ నీటిలో దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి శుక్రవారం 'ఫ్రైడే--డ్రైడే' కార్యక్రమాన్ని పాటిస్తూ ట్యాంకులు, కూలర్లు, పాత టైర్లు, ఇతర వస్తువుల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించి వాటిని పూర్తిగా ఎండబెట్టాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత, వ్యాధుల నివారణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని ఆమె పేర్కొన్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచేందుకు మున్సిపల్ సిబ్బందికి ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గ్యార అఖిల, సత్యం, మున్సిపల్ కమిషనర్ పర్వతాలు, ఏఈ వేణు ప్రసాద్, ఆర్వో గోపాల్ రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.







## కూలుతున్న మొరం.. పొంచి ఉన్న ప్రమాదం

**పెద్ద కొడప్గల్ ఆగస్ట్ 07 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని పోచారం గేటు (కౌలాస్ ఎల్లమ్మ గేటు) నుంచి పోచారం వైపు వెళ్ళే రోడ్డు ప్రమాదకరంగా మారింది. జాతీయ ప్రధాన 161 రహదారి నుంచి గ్రామం వైపు వెళ్లే దారిలో గట్టును చీల్చుతూ రోడ్డు వేశారు. కానీ రోడ్డుకు ఇరువైపుల గల కొండలకు అడ్డుగా ఎలాంటి రక్షణ ఏర్పాటు చేయకపోవడంతో గోడలు ఇటీవల కురుస్తున్న వర్షాలకు కూలుతున్నాయి. రోడ్డుపైకి మొరం రావడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాదం జరగకముందే సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.





ఇందల్వాయి మండల తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో బాలయ్యచౌక ధరల దుకాణాల (రేషన్ డీలర్లతో) సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈకేవైసి (ఇఐజఅ) ప్రక్రియ తొందరగా పూర్తి చేయాలని, 3 నెలల రేషన్ బియ్యం ఒకేసారి వచ్చినందున ఎలాంటి పక్కదారి పట్టకుండా లబ్దిదారులకు సకాలంలో అందించాలని, రేషన్ కార్డులో పేరు ఉంది చనిపోయిన వ్యక్తుల వివరాలు సేకరించి కార్యాలయంలో ఆదేశించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో బాలయ్య గారు, ఆర్.ఐ ప్రవీణ్ మరియు రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఎలక్యూషన్‌లో జిల్లా స్థాయి ద్వితీయ బహుమతి

### ఎల్బాక పాఠశాల విద్యార్థిపులిపాక జోసెఫ్

**వీణవంక ఆగస్టు 7 (జనం సాక్షి)** వీణవంక జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎలక్యూషన్ పోటీలలో జిల్లా పరిధిలో ద్వితీయ బహుమతి సాధించిన వీణవంక మండలంలోని ఎలబాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎలబాక గ్రామ విద్యార్థి పులిపాక జోసెఫ్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పావని, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయు రాలు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు వివిధ సాంస్కృతిక, విద్యా పోటీలలోచురుకుగా పాల్గొని ప్రతిభను ప్రదర్శించడం అభినందనీయమని అన్నారు. జోసెఫ్ సాధించిన ఈ విజయం పాఠశాలకు,తల్లిదండ్రులకు గర్వకారణమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు ఎం.సతీష్, కడవెరుగు సత్యం,మహేందర్,బల్బీర్ సింగ్,స్వరూప,రాణి అభినందించి,భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



## బ్రాహ్మణపల్లి పాఠశాలకు ఎల్ఈడీ టీవీ, టీ-షర్ట్స్ అందజేత

### విద్యార్థులకు నాణ్యమైన విద్యకు తోడ్పాటు: ఆర్డీఓ రవీందర్ రెడ్డి

**నిజాంసాగర్, ఆగస్టు 7: ( జనంసాక్షి ) :** నిజాంసాగర్ మండలం బ్రాహ్మణపల్లి ప్రభుత్వ పాఠశాలకు ఎల్ఈడీ టీవీ మరియు విద్యార్థులకు టీ-షర్ట్స్‌ను బాన్సువాడ ఆర్డీఓ రవీందర్ రెడ్డి తన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటిస్తూ, ఆధునిక సౌకర్యాలతో విద్యాభ్యాసాన్ని మెరుగుపరచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని "మనకోసం మనం" నిర్వాహకులు కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జి. చంద్రకళ వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ బాలరాజు, సభ్యుడు ఈ. నాగయ్య, ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయుడు రాజేశ్వర్, జీపీ సభ్యులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పాఠశాలకు అవసరమైన సౌకర్యాల కల్పనలో దాతల సహకారం అభినందనీయమని పలువురు కొనియాడారు.



## ఆగి ఉన్న డీసీఎం వ్యాన్‌ను ఢీకొన్న బైక్.. ఒకరు మృతి

**ముత్తారం, ఆగస్టు 7 (జనంసాక్షి):** ముత్తారం మండలం కేశన్‌పల్లి గ్రామ సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందగా,మరో వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మేసన్ కూలీగా పనిచేస్తున్న జాడి రాజేందర్ (56),తన కుమారుడు శేఖర్ తో కలిసి ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా,కేశన్‌పల్లి గ్రామ సమీపంలో రోడ్డుపై ఆగి ఉన్న టీఎస్ యూడీ 0150 నంబరు గల డీసీఎం వ్యాన్‌ను వారి బైక్ (ఏపీ 15 ఏడబ్ల్యూ 7923) ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రాజేందర్ తీవ్రంగా గాయపడి ఘటనాస్థలంలోనే మృతి చెందగా,శేఖర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. సమాచారం అందుకున్న ముత్తారం ఎస్సై రవికుమార్ ఆధ్వర్యంలోని పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.



## 13వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా జంగ అనిల్ కుమార్

**హుజురాబాద్, ఆగస్టు 7 ( జనంసాక్షి ) :** హుజురాబాద్ మున్సిపాలిటీ 13వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగ అనిల్ కుమార్ ను 13వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మేడిపల్లి సత్యం, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ లు ఉత్తర్వులు జారీ చేశారు. గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీకి అనిల్ కుమార్ అందిస్తున్నటువంటి సేవలను గుర్తించి వార్డు అధ్యక్షునిగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి పదవులు వస్తాయనిడానికి తానే ఒక ఉదాహరణ అని అన్నారు. తాను కాంగ్రెస్ పార్టీకి అందిస్తున్నటువంటి సేవలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షునిగా నియమించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మేడిపల్లి సత్యం, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్, హుజురాబాద్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని లకు తన నియామకానికి సహకరించినటువంటి హుజురాబాద్ మున్సిపాలిటీ 13వ వార్డు కౌన్సిలర్ సందమల్ల పుణ్య-బాబు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మేకల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు అనిల్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.



## డిస్ట్రిక్ట్ సెన్సస్ హ్యాండ్‌బుక్ ఫీల్డ్ వర్క్‌ను పకడ్బందీగా నిర్వహించాలి

**కామారెడ్డి, జిల్లా ప్రతినిధఆగస్టు 7 (జనం సాక్షి)** డిస్ట్రిక్ట్ సెన్సస్ హ్యాండ్‌బుక్ (ఆఅఊః) ఫీల్డ్ వర్క్‌ను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని డైరెక్టరేట్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్ (డీసీఓ) డైరెక్టర్ శ్రీమతి భారతి హోలికేరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కామారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సాంగ్వాన్, ఐఏఎస్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డీసీఓ డైరెక్టర్ మాట్లాడుతూ, జిల్లా స్థాయిలో సమగ్ర సమాచారాన్ని అందించే డిస్ట్రిక్ట్ సెన్సస్ హ్యాండ్‌బుక్ ఒక కీలకమైన సమాచార గ్రంథమని తెలిపారు. జిల్లా అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, ప్రభుత్వ విధానాల అమలు, పరిశోధనలు, పరిపాలనా అవసరాలకు ఈ సమాచారం ఎంతో ఉపయోగపడు తుందని పేర్కొన్నారు. ఆగస్టు 10 నుంచి సెప్టెంబర్ 8 వరకు నిర్వహించనున్న డిస్ట్రిక్ట్ సెన్సస్ హ్యాండ్‌బుక్ ఫీల్డ్ వర్క్‌లో గ్రామాలు, పట్టణాలకు సంబంధించిన ప్రతి అంశాన్ని క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, ధృవీకరించాలని సూచించారు. నిర్దేశిత మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ సమాచారాన్ని ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో ప్రభుత్వ శాఖలు, ప్రణాళికా సంస్థలు, పరిశోధకులు, విద్యార్థులు, ఇతర వినియోగదారులకు ఈ సమాచారం విశ్వసనీయ వనరుగా ఉపయోగపడుతుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యతతో పనిచేసి సమాచార నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీ విక్టర్, డిప్యూటీ కలెక్టర్ శ్రీ రవితేజతో పాటు సంబంధిత జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.




## శ్రీ సాయి విజ్ఞాన్ స్కూల్లో ఘనంగా బోనాల సంబురాలు

**సదాశివనగర్, ఆగస్టు7 (జనంసాక్షి):** సదాశివనగర్ మండలంలోని పద్మాజివాడి ఎక్స్‌రోడ్‌లో ఉన్న శ్రీ సాయి విజ్ఞాన్ స్కూల్లో బోనాల పండుగ సంబరాలను విద్యార్థినీ, విద్యార్థులు అత్యంత భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, మహిళా టీచర్ లు సంప్రదాయ వస్త్రధారణలో అందంగా అలంకరించుకుని బోనాలు ఎత్తుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాఠశాల ఆవరణలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించిన కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు, జానపద నృత్యాలతో సందడి చేసి బోనాల పండుగ విశిష్టతను చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



జనంసాక్షి

# పార్టీలకతీతంగా హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యం

**చిగురుమామిడి,బొమ్మనపల్లి గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన..**

**గౌరవెల్లి కాలువల భూసేకరణ వేగవంతం చేస్తున్నామన్న మంత్రి పొన్నం..**



చిగురుమామిడి ఆగస్టు 07 (జనంసాక్షి): పార్టీలకు అతీతంగా హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్నిరంగుల అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లిలో 30లక్షల రూపాయల వ్యయంతో వెటర్నరీ సబ్ సెంటర్ భవన నిర్మాణానికి 16లక్షలరూపాయల వ్యయంతో వివో మహిళా సంఘ భవన నిర్మాణానికి మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం శంకుస్థాపన చేశారు.జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,ఇతర ముఖ్య నేతలు, అధికారులతోకలిసి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.మంత్రి పొన్నం ప్రభాకర్ బొమ్మనపల్లిలో గతంలో రైతు వేదిక పక్కన ఉన్న ప్రభుత్వ స్థలంలో మహిళా సంఘ భవనాన్ని నిర్మించడానికి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. గ్రామంలో ఉన్న ఇతర వివో సంఘాలకు కూడా త్వరలో భవన నిర్మాణం చేస్తామన్నారు.మహిళా అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని,గత 10ఏళ్లుగా పావలా పైసలు ఇవ్వనొల్లు,మేము వడ్డీలేని రుణాలు కింద మంజూరు చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ క్యాంటీన్లు,సోలార్లు, బస్సులు,ెప్ట్రోల్ బంకులు అనేక రకాలుగా చేయూత కి సంబంధించి ప్రభుత్వం పథకాలనుందిస్తుందన్నారు.అన్ని గ్రామాల్లో మహిళా సమైఖ్య భవనాలు ఉండాలని, మండలంలో మండల మహిళా సమైక్య భవనాలు ఉండాలన్నారు.రోజు వారి కార్య క్రమాలు కొనసాగాలని, హుస్నాబాద్ నియోజకవర్గంలో చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న వివిధ గ్రామాల మధ్య రోడ్ కనెక్టివిటీ,29బ్రిడ్జిలకు 33కోట్లు మంజూరు అయ్యాయి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఇందుర్తి ములకనూరు బ్రిడ్జి ,రెండు పెండింగ్ ఉన్నాయని,అవి కూడా త్వరలోనే పూర్తవుతాయన్నారు.కరీంనగర్ ఫోర్ లైన్ రోడ్డు అవుతుందన్నారు.స్థానిక ప్రజా ప్రతినిధులు మహిళల ఆమోద యోగ్యంతోనే ఇక్కడ వివో భవనం కడుతున్నాం. హుస్నాబాద్ లో ప్రజలకు రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల భూసేకరణ వేగంగా జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా,హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,ఆర్డీవోలు షర్మిల,జల కుమారి, సర్పంచులు కొంకట మౌనిక,ఆకవరం భవాని శివప్రసాద్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అందే సురేష్,మాజీ జెడ్పిటిసిలు గీకురు రవీందర్,జిల్లా నాయకులు గీకురు రవీందర్,బడుకోలు దేవేందర్ రెడ్డి, దాసరి ప్రవీణ్ కుమార్ నేత,జిల్లా స్థాయి మండల స్థాయి అధికా రులు ప్రజాప్రతినిధులు, సర్పంచ్లు ,రైతులు,మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.




## ఇన్ఫ్లుయెంజా వ్యాక్సిన్ తప్పక వేయించుకోవాలి

**యశోద వైద్య నిపుణులు వై.సాయరెడ్డి**

**ఆర్మూర్,ఆగస్టు 7(జనంసాక్షి):**
ప్రతి ఒక్కరూ ప్రతి సంవత్సరం తప్పనిసరిగా ఇన్ఫ్లుయెంజా వ్యాక్సిన్ ను వేయించుకోవాలని యశోద వైద్య నిపుణులు,ఎండి చెస్ట్ ఫిజీషియన్ వై.సాయ రెడ్డి తెలిపారు.ఆర్మూర్ పట్టణంలోని సిరి హాస్పిటల్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.జలుబు,దగ్గు,దమ్ము తీవ్రతరంగా మారి ఫ్లూ ఒకరి నుండి ఒకరికి వ్యాపిస్తుంది.కాలానుగుణంగా జూన్,జూలై,ఆగస్టులో ఫ్లూ వైరస్ ఊపిరితిత్తుల సంక్రమణకు కారణం అవుతుందన్నారు.ఐదేళ్ల లోపు పిల్లలకు,65 ఏళ్లు పైబడిన వృద్ధులకు,గర్భిణీ స్త్రీలు,అస్తమా,దీర్ఘకాలిక శ్వాస కోసం వ్యాధులతో బాధపడుతున్న వారికి దీని ప్రభావం ఎక్కువగా ఉంటుందన్నారు.ఇన్ఫ్లుయెంజా వైరస్ ప్రభావంతో 0.1% మరణ రేటును కలిగి ఉందన్నారు.దీని సంక్రమణకు గురికాకుండా జాగ్రత్తగా ఉండేందుకు బయటకు వెళ్ళినప్పుడు మాస్క్ ధరించి, చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు. ప్రతి నెలలో మొదటి, మూడవ శుక్రవారం సిరి హాస్పిటల్ లో అందుబాటులో ఉంటామన్నారు. ప్రతి ఒక్కరూ ఇన్ఫ్లుయెంజా వైరస్ పై అవగాహన కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సాయినాథ్ రెడ్డి, సాయికుమార్ పాల్గొన్నారు.



## గంభీరావుపేట-లింగన్నపేట హై లెవెల్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలని బీజేపీ జలదీక్ష

**ప్రజలకు ఇబ్బందులు తొలగించేలా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**గంభీరావుపేట ఆగస్టు 07 (జనంసాక్షి);**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు కోడె రమేశ్ ఆధ్వర్యంలో గంభీరావుపేట?లింగన్నపేట హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కోరుతూ జలదీక్ష చేపట్టారు. వర్షాకాలంలో ప్రజలు, రైతులు, ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నీటిలో నిలబడి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పేరుతో గతంలో ఉన్న పాత వంతెనను తొలగించినప్పటికీ కొత్త బ్రిడ్జి పనులు పూర్తికాకపోవడంతో ప్రతి వర్షాకాలంలో రైతులు, వ్యాపారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే కేటీ రామారావు ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించకుండా బ్రిడ్జి పనుల పురోగతిని సమీక్షించలేదని ఆరోపించారు. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినా హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణంలో ఆశించిన పురోగతి కనిపించలేదని పేర్కొన్నారు. ఎగువ మానేరు వద్దకు అధికారులు, ప్రజాప్రతినిధులు సందర్శనలు చేసినప్పటికీ బ్రిడ్జి నిర్మాణ పనులపై తగిన శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతం చేసి ప్రజలకు, ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.

## ఆగస్టు 12న బోయినపల్లిలో తిరంగా ర్యాలీ

**బోయినపల్లి ఆగస్టు 07 (జనం సాక్షి)**
హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 12న బోయినపల్లి మండల కేంద్రంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించనున్నట్లు బీజేపీ మండల అధ్యక్షుడు ఎడపల్లి పరశురామ్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఈ కార్యక్రమ సన్నాహక సమావేశం నిర్వహించారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి, జాతీయ ఐక్యతను చాటాలని ఆయన పిలుపునిచ్చారు. ర్యాలీలో విద్యార్థులు, యువత, మహిళలు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ సంఘాల ప్రతినిధులు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ ఉదారి నరసింహాచారి, మాజీ మండలాధ్యక్షుడు గుడి రవీందర్‌రెడ్డి, సర్పంచ్ బొంగాని అశోక్‌గౌడ్, మెరుపుల గంగాధర్‌గౌడ్, రాజేంద్రప్రసాద్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి సానుకూల స్పందన

**అభివృద్ధి పనులకు నిధులు, పరిపాలనా అనుమతులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే మదన్‌మోహన్ విజ్ఞప్తి**

**ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యం - ఎమ్మెల్యే మదన్ మోహన్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 7 (జనం సాక్షి )**



ఎల్లారెడ్డి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే మదన్‌మోహన్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో అత్యవసరంగా చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులకు పరిపాలనా అనుమతులు, నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు 22వ ప్యాకేజీ పనులకు వెంటనే పరిపాలనా, ప్రభుత్వ అనుమతులు మంజూరు చేయాలని కోరారు. అలాగే ఎల్లారెడ్డి పట్టణంలో నూతన ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.బాన్సువాడ?ఉప్పల్వాయి ప్రధాన రహదారిపై సర్వాపూర్?మొండిసడక్ మధ్య, గాంధారి?తిమ్మాపూర్ మధ్య హై లెవల్ బ్రిడ్జిల నిర్మాణానికి ఆమోదం ఇవ్వాలని కోరారు. వంతెనల నిర్మాణంతో వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న రాకపోకల ఇబ్బందులు తొలగి, ప్రయాణ సౌకర్యం మెరుగుపడుతుందని వివరించారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా గాంధారి మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. లింగంపేట, సదాశివనగర్, రామారెడ్డి, గాంధారి మండలాల్లో శిథిలావస్థకు చేరుకున్న ఎంఆర్వో, ఎంపీడీవో కార్యాలయాల స్థానంలో ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్‌ల నిర్మాణానికి పరిపాలనా అనుమతులు, నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఎమ్మెల్యే మదన్‌మోహన్ సమర్పించిన ప్రతిపాదనలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సానుకూలంగా పరిశీలించి, నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన పనులకు నిధులు విడుదల చేసి దశలవారీగా అమలు చేస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే వర్గాలు తెలిపాయి.నియోజకవర్గ ప్రజల అవసరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి పనులకు ప్రాధాన్యత కల్పించేందుకు ఎమ్మెల్యే చేస్తున్న కృషికి సీఎం సానుకూలంగా స్పందించడంపై ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఇందల్వాయి లైన్మెన్ ను తక్షణమే బదిలీ చేయాలి

**ట్రాన్స్కో ఏడి ఏడిలకు వినతి పత్రం అందించిన ప్రజాప్రతినిధులు గ్రామాభివృద్ధి కమిటీ**

**లైన్మెన్ నిర్లక్ష్యంతో నిరంతరం విద్యుత్ సరఫరాలో స్పందించడం లేదని ఆవేదన**

**ఇందల్వాయి ఆగస్టు 7 (జనంసాక్షి)**



ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో విధులు నిర్వహిస్తున్న లైన్మెన్ అఫ్జల్ ను తక్షణమే బదిలీ చేయాలని గ్రామపంచాయతీ ప్రజాప్రతినిదుల తరపున ఇందల్వాయి గ్రామ ప్రజలు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏడి ,ఏడీలకు వినతి పత్రం అందజేసినట్లు ఇందల్వాయి గ్రామ సర్పంచ్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు తెలిపారు. నిత్యం గ్రామంలో విద్యుత్తు సరఫరా లో నిర్రక్షంగా వ్యవహరిస్తున్నందున తక్షణమే వీధులలో నుంచి బదిలీ చేసి నూతన లైన్మెన్ ను ఏర్పాటు చేయాలని కోరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లోకని గంగామణి గంగారం ఉపసర్పంచ్ మోత్కూరి శ్రీనివాస్ గౌడ్ గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ షేక్ రియాజ్ వైస్ చైర్మన్ బాగిర్తి నారాయణ కోశాధికారి తేలు రాములు తదితరులు పాల్గొన్నారు.

## కుర్నాపల్లిలో మొక్కలు నాటిన కాంగ్రెస్ నాయకులు

**ఎడపల్లి, ఆగస్టు 7 (జనంసాక్షి ) :**



ఎడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం మొక్కలు నాటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎడపల్లి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు జన్మదినం సందర్భంగా కుర్నాపల్లి గ్రామంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కాంగ్రెస్ నాయకులు తమ వర్షం పడుతుంది వంతు బాధ్యతను చాటుకున్నారు. భగవంతుని ఆశీస్సులతో పులి శ్రీనివాస్ రావ్ సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, ప్రజా సేవలో మరెన్నో విజయాలను సాధిస్తూ నిండు నూరేళ్లు ఆనందంగా జీవించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివాలయ ఆలయ కమిటీ చైర్మన్ శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సంజయ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఏజాజ్, గంగాధర్, రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట మండల అభివృద్ధిపై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విస్తృత స్థాయి సమీక్ష



- ◆రైతులకు ఇబ్బందులు లేకుండా యూరియా, డి ఎ పి అందించాలి - అది యూరియా షాపుల ద్వారానే పంపిణీ చేయాలి.
- ◆జమ్మికుంటలో ఇసుక క్వారీలు ఉన్నా ఇసుక దొరకని పరిస్థితి, పక్క నియోజకవర్గలలో ఆన్‌లైన్ లేకుండానే ట్రాక్టర్లకు అనుమతులు
- ◆ హుజూరాబాద్ నియోజకవర్గంలోనే ఎందుకు కేసులు
- ◆తనుగుల చెక్‌డ్యామ్‌ను వెంటనే పూర్తి చేయాలి..
- ◆ కల్వల ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేయాలి.
- ◆కన్నెపల్లి పంపులు ప్రారంభించి తాగు, సాగునీటి సమస్య పరిష్కరించాలి : ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట,ఆగస్టు 7 (జనం సాక్షి):**
జమ్మికుంట మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులతో విస్తృత స్థాయి అభివృద్ధి సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలోని గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, వ్యవసాయం, మిషన్ భగీరథ, విద్య, వైద్యం, విద్యుత్, సంక్షేమ పథకాల అమలుపై శాఖల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని, రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. యూరియాను యాప్ ద్వారా కాకుండా నేరుగా ఎరువుల షాపుల ద్వారా రైతులకు అందించాలని సమావేశంలో తీర్మానించారు. అలాగే డి ఏ పి ను ఇతర ఎరువులతో లింక్ చేయకుండా రైతులకు అందుబాటులో ఉంచాలని కోరారు.

**జమ్మికుంటలో ఇసుక క్వారీలు ఉన్న ఇసుక దొరకని పరిస్థితి:**
జమ్మికుంట మండలంలో ఇసుక క్వారీలు ఉన్నప్పటికీ ప్రజలకు అవసరమైన ఇసుక దొరకని పరిస్థితి నెలకొందని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పక్కనే ఉన్న పెద్దపల్లి, మానకొండూర్ ప్రాంతాల్లో ఆన్‌లైన్ లేకుండానే ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలించేందుకు అనుమతులు ఇస్తున్నారని,మరి హుజూరాబాద్ నియోజకవర్గంలో ట్రాక్టర్లపై ఎందుకు కేసులు పెడుతున్నారని అధికారులను ప్రశ్నించారు.
ప్రజలకు, రైతులకు అవసరమైన ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ట్రాక్టర్ యజమానులు, ప్రజలు ఇబ్బందులు పడకుండా స్పష్టమైన విధానం అమలు చేయాలని ఎమ్మెల్యే కోరారు.

**ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించాలి:**
జమ్మికుంట మండలంలో ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించాలని సర్పంచులకు ఎమ్మెల్యే సూచించారు.రైతులకు ఆయిల్‌పామ్ సాగు ద్వారా కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించి,సాగు విస్తీర్ణం పెరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.
అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పిల్లలకు నాణ్యమైన భోజనం అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

**తనుగుల చెక్‌డ్యామ్‌ను వెంటనే పూర్తి చేయాలి:**
తనుగుల చెక్‌డ్యామ్ తెగిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే తెలిపారు. వెంటనే చెక్‌డ్యామ్ పనులను పూర్తి చేసి రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు.
జమ్మికుంట మండల ప్రజలకు కూడా ఎంతో అవసరమైన కల్వల ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేసి పనులను ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఎలాంటి ప్రభావం లేకుండా కన్నెపల్లి పంపులను వెంటనే ప్రారంభించి తాగు, సాగునీటిని అందించాలని కోరుతూ సమావేశంలో తీర్మానం చేశారు.



**ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల కొరతపై ఎమ్మెల్యే ఆగ్రహం:**
జమ్మికుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బీపీ, షుగర్ వంటి సాధారణ మందులు కూడా అందుబాటులో లేకపోవడం బాధాకరమని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అన్ని రకాల అవసరమైన మందులను అందుబాటులో ఉంచి ప్రజలను ఇబ్బందులకు గురిచేయవద్దని వైద్య అధికారులను కోరారు.గెలిచి ఏడు నెలలు అయినా ఏఎన్ఎంలు ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని, వైద్య అధికారులు కూడా అందుబాటులో ఉండటం లేదని సర్పంచులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులు, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని, నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

**12 గంటల విద్యుత్ ఇస్తూ 24 గంటలు ఇస్తున్నామని చెప్పడం సరికాదు:**
విద్యుత్ సరఫరాపై కూడా ఎమ్మెల్యే అధికారులను ప్రశ్నించారు. అధికారులు 12 గంటల విద్యుత్ ఇస్తున్నామని చెబుతున్నారని, ప్రభుత్వం 24 గంటల విద్యుత్ ఇస్తుందని అబద్ధాలు చెప్పడం సరికాదని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతులకు అవసరమైన సమయంలో నిరంతరాయంగా విద్యుత్ అందేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు.

**మిషన్ భగీరథ ద్వారా ప్రతి గ్రామానికి తాగునీరు అందించాలి:**
మిషన్ భగీరథ ద్వారా ప్రతి గ్రామంలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వచ్ఛమైన తాగునీరు అందించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.ప్రజలకు, రైతులకు మెరుగైన సేవలు అందించడమే అధికారుల ప్రధాన బాధ్యత అని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎమ్మార్వో, అధికారులు, సర్పంచ్ లు, తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి రీ సర్వేను పరిశీలించిన బోధన్ ఆర్డీవో

బోధన్, ఆగస్టు 7 ( జనంసాక్షి ) : భూ భారతి రీ సర్వేలో భాగంగా శుక్రవారం బోధన్ మండలం నర్సాపూర్ శివారులో నిర్వహిస్తున్న సర్వేను ఆర్డీవో విజయ కుమారి పరిశీలించారు. ఈ మేరకు నర్సాపూర్ శివారులోని సర్వే నంబర్ 881 లోని 4 ఎకరాలకు సంబంధించి నిర్వహిస్తున్న సర్వేను ఆమె పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోధన్ డీఐవోఎస్ ఎ దత్తు, బోధన్ మండల తహసీల్దార్ విఠల్, లైసెన్స్ సర్వేయర్ శివరాజ్, రైతులు పాల్గొన్నారు.





## పునర్నిర్మించిన లహరి ఏసీ బస్సును పరిశీలించిన ఆర్ఎం

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 07, ( జనం సాక్షి)**
ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందించేందుకు పునర్నిర్మించిన లహరి ఏసీ బస్సును కరీంనగర్ రీజనల్ మేనేజర్ బి. రాజు శుక్రవారం పరిశీలించారు. కరీంనగర్?1 డిపోలో డిప్యూటీ రీజనల్ మేనేజర్ (ఆపరేషన్స్) ఎస్. భూపతి రెడ్డితో కలిసి బస్సులో చేపట్టిన మార్పులు, సౌకర్యాలను ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం డిపోలోని సిబ్బంది విశ్రాంతి గది, భోజనశాలతో పాటు వివిధ విభాగాలను తనిఖీ చేసి నిర్వహణ తీరును సమీక్షించారు. ప్రయాణికులకు నాణ్యమైన సేవలు అందించడంతో పాటు సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో కరీంనగర్?1 డిపో మేనేజర్ ఐ. విజయమాధురి, సూపర్వైజర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల సందర్భంగా హైదరాబాద్ ఆలయాల దర్శనానికి ప్రత్యేక టూర్ ప్యాకేజీ

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 7 ( జనం సాక్షి)**
బోనాల సందర్భంగా భక్తుల కోసం కరీంనగర్-1 డిపో ప్రత్యేక తీర్థయాత్ర టూర్ ప్యాకేజీని ఏర్పాటు చేసింది. ఆగస్టు 9 (ఆదివారం) ఉదయం 3.30 గంటలకు కరీంనగర్ బస్టాండ్ నుంచి సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరి హైదరాబాద్‌లోని శ్రీ నిమిషాంబిక ఆలయం, అష్టలక్ష్మి ఆలయం, పెద్దమ్మ ఆలయం, ఇస్కాన్ ఆలయం, జగన్నాథ ఆలయం, చిలుకూరు బాలాజీ ఆలయాలను సందర్శించి అదే రోజు రాత్రికి కరీంనగర్‌కు చేరుకుంటుంది. ఈ టూర్‌కు పెద్దలకు రూ. 1,300, పిల్లలకు రూ. 975గా చార్జీలు నిర్ణయించారు. ఆసక్తి గల భక్తులు 73828 49352, 99592 25920 నంబర్లను సంప్రదించాలని కరీంనగర్-1 డిపో మేనేజర్ ఐ. విజయ మాధురి తెలిపారు.




## ఎఫ్ఎఫ్ఎస్ యాప్ పై అవగాహన

పెద్ద కొడప్గల్ ఆగస్టు 07 (జనంసాక్షి):
పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి గ్రామంలో శుక్రవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు "ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్" యాప్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) స్వాతి మాట్లాడుతూ.. ప్రతి రైతు కచ్చితంగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం "ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్" యాప్ ను అందుబాటులోకి తీసుకు వచ్చిందని, ఇక నుంచి రైతులు తమ వ్యవసాయ పంటలకు కావలసిన ఎరువులను యాప్ ద్వారా మాత్రమే బుక్ చేసుకోవాలని సూచించారు. ఫర్టిలైజర్ దుకాణదారులు ఎరువుల బస్తాలను అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు, చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఏఈఓకు తెలిపారు. సంబంధిత రసీదులతో లిఖితపూర్వకంగా వ్యవసాయ శాఖ మండల అధికారికి అందజేయాలని ఏఈఓ సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహాదేవి శివకుమార్ పటేల్, ఉప సర్పంచ్ బాలప్రసాద్, పంచాయతీ కార్యదర్శి ప్రదీప్, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.



## నేడు కొత్తపల్లి, గజసింగవరం సబ్‌స్టేషన్లలో నిర్వహణ పనులు ? పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత..

**ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ అంతరాయం - ఏఈ ఆనంద్ కుమార్**



**గంభీరావుపేట ఆగస్టు 7 (జనంసాక్షి);**
నేడు (08-08-2026) 33/11 కేవీ కొత్తపల్లి సబ్‌స్టేషన్, 33/11 కేవీ గజసింగవరం సబ్‌స్టేషన్‌లలో నిర్వహణ పనులు చేపట్టనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ ఆనంద్ కుమార్ తెలిపారు. ఈ పనుల కారణంగా ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ అంతరాయం ప్రభావిత గ్రామాలు: కొత్తపల్లి, రాజుపేట, శ్రీగాధ, కొలమద్ది, గజసింగవరం, గోరంటాల, సముద్రలింగాపూర్ తదితర ప్రాంతాలు. వినియోగదారులు విద్యుత్ అంతరాయం విషయాన్ని ముందుగానే గమనించి తమ పనులను అందుకు అనుగుణంగా ప్రణాళిక చేసుకోవాలని ఏఈ ఆనంద్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# అనంతగిరి అన్నపూర్ణ ప్రాజెక్టు పంప్ హౌస్ లను వెంటనే ఆన్ చేసి నీటిని నింపాలి

## సిద్ధం వేణు మాజీ జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్మన్



**ఇల్లంతకుంట జూలై 07(జనంసాక్షి )**
శ్రీ రాజరాజేశ్వర జలాశయం నుంచి ఎల్ఎండికి నీటిని విడుదల చేసిన సందర్భంగా పొత్తూరు బ్రిడ్జి పైన గోదారమ్మ తల్లికి గ్రామ సర్పంచి పట్నం అశ్విని శ్రీనివాస్ ఆధ్వర్యంలో పూజలు చేయడం జరిగింది...

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిద్ధం వేణు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన శ్రీ రాజరాజేశ్వర జలాశయానికి ఎల్లంపల్లి నుండి ఎత్తిపోతలు ప్రారంభించి నంది మేడారం లక్ష్మీపూర్ పంప్ హౌస్ నుంచి వరద కాలువ ద్వారా ఎంఎంఆర్ జలాశయానికి నీటిని విడుదల చేయడాన్ని స్వాగతిస్తున్నాం..

గతంలో ఇదే పోత్తూరు బ్రిడ్జి పైన రైతాంగానికి సాగునీరు తాగునీరు అందించాలని శ్రీ రాజరాజేశ్వర జలాశయం నుంచి ఎల్ఎండికి నీటిని విడుదల చేయాలని పెద్ద ఎత్తున మహా ధర్నా కార్యక్రమం నిర్వహించామని, అప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు పంప్ హౌస్ నడుస్తా లేవు కూలిపోయింది నీళ్లు రావు అని కాంగ్రెస్ నాయకులు కపట మాటలు మాట్లాడినటువంటి తీరును ఖండించినం , మేము చెప్పినట్టే ఈరోజు నీటిని కిందికి విడుదల చేయడం మేము సాధించిన విజయం...

కెసిఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ఒక అద్భుత ఘట్టం.. కాంగ్రెస్ నాయకులకు ప్రాజెక్టుల పైన అవగాహన లేకుండా ఒక పిల్లరు కుంగితే కాళేశ్వరం కూలిపోయింది.కాలేశ్వరం కాలిపోయింది అనే విధంగా రైతాంగాన్ని తప్పుదోవ పట్టించి కాలం వెళ్లదీసి, రైతుల నోట్లో మట్టి కొట్టిన కాంగ్రెస్ ను ప్రజలు ప్రజాక్షేత్రంలో శిక్షిస్తారని అన్నారు.. ఈరోజు శ్రీ రాజరాజేశ్వర జలాశయానికి నీళ్లు వస్తున్నాయి అంటే అది కెసిఆర్ కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు లో భాగం, కెసిఆర్ కట్టించిన పంప్ హౌస్ లు కట్టించిన జలాశయాలు అనే విషయాన్ని ఇప్పటికైనా కళ్ళు లేని కాంగ్రెస్ నాయకులు కళ్ళు తెరిచి చూచి గ్రహించాలి.

మెట్ట ప్రాంతమైన ఇల్లంతకుంట మండలం బెజ్జంకి మండలం , గన్నేరువరం మండలానికి సాగునీరు తాగునీరు కావాలంటే శ్రీ రాజరాజేశ్వర జలాశయం నుండి అనంతగిరి పంప్ హౌస్ వెంటనే ఆన్ చేసి అనంతగిరి అన్నపూర్ణ జలాశయాన్ని నింపి ఈ ప్రాంత రైతాంగానికి నీళ్లు ఇవ్వవలసిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పైన ఉన్నదని అన్నారు. అన్నపూర్ణ జలాశయం నింపి అనంతారం ప్రాజెక్టు ను కూడా నింపినట్లైతే బిక్క వాగు పరిసర ప్రాంత ప్రజలందరికీ కూడా సాగునీరు తాగునీరు అందుతుంది.లేనట్టయితే పంటలు ఎండిపోతాయి రైతాంగం అల్లాడిపోతరు ఈ విషయాన్ని ముందే గ్రహించి స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నపూర్ణ ప్రాజెక్టు నింపాలని బిఆర్ఎస్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాం...
అదేవిధంగా తోటపల్లి ప్రాజెక్టును కూడా నింపినట్లయితే వరద కాలువ పరిసర ప్రాంత గ్రామ రైతులకు తాగునీరు సాగునీరు అందుతది అన్న విషయాన్ని ఎమ్మెల్యే గ్రహించాలి.
ఎమ్మెల్యే గ అన్నపూర్ణ జలాశయాన్ని నింపనట్లయితే శ్రీ రాజరాజేశ్వర జలాశయం నుంచి శ్రీ అన్నపూర్ణ జలాశయం వరకు ఇల్లంతకుంట మండల రైతాంగాన్ని,బెజ్జంకి మండల రైతాంగాన్ని, గన్నేరువరం రైతాంగాన్ని క్రూడీకరించి, మాజీ శాసనసభ్యులు రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పాదయాత్ర చేస్తామని సందర్భంగా హెచ్చరిస్తా ఉన్నాం

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి సిద్ధం శ్రీనివాస్ పొత్తూరు గ్రామ ఉపసర్పంచ్ బండారి నరేష్ గౌడ్ వార్డు సభ్యులు తోడేటి సతీష్ ఏనుగుల మమత నవీన్ కుమార్ నాయకులు మహంకాళి బాబు, కిట్టు,గుంటి అంజి, బండారి మహేష్,సిద్ధం నరసయ్య, పట్నం మహేందర్, వడియాల సాయి చరణ్ రెడ్డి,రొండ్ల కర్ణాకర్ రెడ్డి,గుంటి మధు, తాండ్ర ఎల్లయ్య, అంజయ్య, ఆకుల లచ్చయ్య, సిద్ధం ఆదినారాయణ, ఆకుల అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## రేగుంట గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభం

**మల్లాపూర్ ఆగస్టు07 (జనంసాక్షి)**
రేగుంట గ్రామంలో మన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మంజూరు చేసిన నిధులతో గ్రామంలోని బైపాస్ కాలనీ మరియు వడ్డెర కాలనీ నందు సిసి రోడ్స్ పనులను రేగుంట గ్రామ సర్పంచ్ తీట్ల లహరి రాజేష్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.రేగుంట గ్రామ అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యే సంజయ్ అన్న కు గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు. కార్యక్రమంలో 8వ వార్డు మెంబరు కత్తి నరేష్ కార్యదర్శి వినీత కారోబర్ సుధాకర్ ఫీల్డ్ అసిస్టెంట్ కాసిం నాయకులు సురకంటి తిరుపతిరెడ్డి నల్ల రాజేశం సామల లక్పతి రెడ్డి సుర్కంటి శ్రీనివాస్ పన్నాల శేఖర్ బైరరాజు మోర రఘు దండు గల ఎల్లయ్య సుర నర్సయ్య గ్రామస్తులు పాల్గొన్నారు



## వీఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో ఘనంగా బోనాలు, గోరింటాకు వేడుకలు

**హుజురాబాద్, ఆగస్టు 7 (జనంసాక్షి ):**
హుజురాబాద్ మండలం సింగాపురంలోని వీఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం బోనాలు మరియు గోరింటాకు కార్యక్రమాన్ని విద్యార్థులు, అధ్యాపకులు ఎంతో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా విద్యార్థినులు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలను తలపై మోసుకుంటూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినులు గోరింటాకు పెట్టుకుని, సంప్రదాయ పాటలు, నృత్యాలతో సందడి చేశారు. విద్యార్థులు కూడా ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. కళాశాల ప్రాంగణం రంగురంగుల అలంకరణలతో, సాంస్కృతిక వాతావరణంతో కళకళలాడింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ టి. అజయ్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులకు తెలంగాణ ఆచారాలు, సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు సంస్కృతి, సంప్రదాయాలను కూడా పరిరక్షించాలని సూచించారు.




## తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఘనంగా బోనాల వేడుకలు

### తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించిన విద్యార్థుల ప్రదర్శనలు - వేషధారణ ప్రత్యేక ఆకర్షణ

**గంభీరావుపేట ఆగస్టు 07 (జనంసాక్షి);**
తెలంగాణ ఆదర్శ పాఠశాలలో శుక్రవారం రోజు బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా విద్యార్థులు, ఉపాధ్యాయులు బోనాలు ఎత్తుకుని సంప్రదాయ ఊరేగింపులో పాల్గొన్నారు. ఏడవ తరగతి విద్యార్థి పోతురాజు వేషధారణలో అలరించి వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు.పాఠశాల ప్రాంగణంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు బోనాల పండుగ విశిష్టతను వివరిస్తూ పాటలు, నృత్య ప్రదర్శనలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమానికి దమ్మన్నపేట సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి, జగదాంబ తండా సర్పంచ్ రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పాఠశాల ప్రిన్సిపల్ ఎ. శ్రీలత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు సుమలత, బాబుజాన్, శ్రీనివాస్, అలనాజ్ అంజుమ్, చంద్రశేఖర్, రేణుక, అబ్దుల్ రవూఫ్, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన కార్మికుడికి పరామర్శ



**యైటింక్లైన్ కాలనీ(జనంసాక్షి) ఆగస్టు 7:**
రోడ్డు ప్రమాదంలో గాయపడిన సింగరేణి కార్మికుడిని ఐఎన్టీయూసీ ఆర్జీ-2 ఏరియా ఉపాధ్యక్షుడు కొత్త సత్యనారాయణ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కార్మికుడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.గాయపడిన కార్మికుడికి మెరుగైన వైద్యం అందించాలని, సంస్థ తరఫున అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కొత్త సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. కార్మికుల భద్రతే తమకు ప్రథమ ప్రాధాన్యత అని తెలిపారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా యాజమాన్యంతో చర్చించి అవసరమైన జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

## ప్రధాని మోదీ చిత్రపటంపై అనుచిత వ్యాఖ్యలతో కూడిన స్టిక్కర్లు అంటించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### హుజురాబాద్ సీఐకి ఫిర్యాదు చేసిన బీజేపీ నాయకులు

**హుజురాబాద్, ఆగస్టు 7 (జనం సాక్షి ) :**
హుజురాబాద్ పట్టణంలోని బస్టాండ్ వద్ద కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసేందుకు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి అనుచిత వ్యాఖ్యలతో కూడిన స్టిక్కర్లు అంటించిన ఘటనపై బీజేపీ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు.
ఈ ఘటనకు బాధ్యులైన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం హుజురాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తూర్పాటి రాజు మాట్లాడుతూ.. రాజకీయ భేదాభిప్రాయాలు ప్రజాస్వామ్యంలో సహజమేనని, అయితే ప్రజా ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫ్లెక్సీలను ధ్వంసం చేయడం లేదా వాటిపై వ్యక్తిగతంగా అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రధాని మోదీ చిత్రపటంపై అనుచిత వ్యాఖ్యలతో స్టిక్కర్లు అంటించడం ద్వారా ప్రజల్లో ఉద్రిక్తతలు సృష్టించే ప్రయత్నం చేయడం సరికాదని అన్నారు. ఈ ఘటనపై పోలీసులు సమగ్రంగా విచారణ జరిపి, సీసీ కెమెరా దృశ్యాలను పరిశీలించి బాధ్యులను గుర్తించి, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని, హుజురాబాద్‌లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించకూడదన్నారు.




ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు తూర్పాటిరాజు పట్టణ 21 వ వార్డ్ కౌన్సిలర్ పంజాల మనోజ్, మంచికట్ల మురళి, గంగిశెట్టి రాజు గంగిశెట్టి ప్రభాకర్, సెంట్రల్ ఫిలింబోర్డ్ నెంబర్ సబ్బని రమేష్, నరాల రాజశేఖర్, తిప్పబత్తిని రాజు, గుర్రం సంతోష్, ఐలయ్య, దాసరి వీరయ్య, ఠాగూర్ రాజేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు సోయి ఉంటే సింగరేణి సీఎండీతో మాట్లాడాలి

- దుకాణదారులకు ప్రొసీడింగ్ కాపీ ఇప్పించాలి..
- ఒక్క లబ్ధిదారుడికి దుకాణం కేటాయించకున్న సహించబోం..
- 41వ డివిజన్ కార్పొరేటర్ మార్కపురి సూర్య హెచ్చరిక..

**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం కార్పొరేషన్ పరిధిలో ఎల్బీ నగర్ టు 5వ ఇంక్లయిన్ రోడ్డు వెడెల్పులో భాగంగా షాపులు కోల్పోయిన వారు వెనుకకు జరిగి షాపుల నిర్మాణం చేసుకోవాలని ఎమ్మెల్యే, మేయర్ చెప్పిన దాని ప్రకారం కోల్పోయిన లబ్ధిదారు లందరూ తమ సొంత డబ్బులతో ఎల్బీ నగర్‌లో రూమ్ నిర్మించుకుంటున్న క్రమంలో ఉదయం టౌన్ ప్లానింగ్ సిబ్బంది వచ్చి ఇక్కడి కాంప్లెక్స్‌కు అనుమతి లేదంటూ కూల్చివేశారన్నారు.అయితే కాంప్లెక్స్ నిర్మాణం జరుగుతున్న 11వ డివిజన్ అయినప్పటికీ దుకాణాలు కోల్పోయిన బాధితులంతా 41వ డివిజన్‌కి సంబంధించిన వారని, ఎవరికీ అన్యాయం జరగకుండా ప్రతి ఒక్కరికి రూములు వచ్చే విధంగా 41వ డివిజన్ కార్పొరేటర్‌గా అందరితో మాట్లాడానని, తర్వాతే ఇక్కడ భూమి పూజచేసి వాళ్ల నిర్మాణాలు చేసుకుంటున్నారని తెలిపారు.ఈ క్రమంలో అనుమతి లేదంటూ మున్సిపల్ అధికారులు కూల్చివేయడంపై తీవ్రంగా ధ్వజమెత్తారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ ఎక్కడికక్కడ దుకాణాలు కూల్చేస్తూ పక్కకు జరిపి కట్టుకోవాలని చెప్పి..నేడు అనుమతులు లేవని మున్సిపల్ సిబ్బందిని ఉసిగొల్పడం తీవ్రంగా పరిగణిస్తున్నామని, ఎమ్మెల్యేను నమ్ముకుని దుకాణదారులు దుకాణాలు నిర్మించుకుంటే వాళ్లను నట్టేట ముంచే పరిస్థితి దాపూరించిందన్నారు. దీనిపైన ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని అన్నారు. రామగుండం కార్పొరేషన్‌లోని ఎల్బీనగర్ కాంప్లెక్స్‌లో ఎమ్మెల్యే మేయర్ వచ్చి ప్రాథమిక విచారణ జరిపి ఒకవేళ లబ్ధిదారులు కాకుండా ఇతరులు ఎవరైనా రూములు నిర్మించుకుంటే అప్పుడు టౌన్ ప్లానింగ్ సిబ్బంది కూల్చివేస్తే అది సరైన చర్య అని,కానీ ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా ఎటువంటి విచారణ జరపకుండా ఆరు దుకాణాలే ఉన్నాయని ,మిగతావి లేవు అని ధ్వంసం చేయడం సరైన పద్ధతి కాదని సూర్య అన్నారు. ప్రాథమిక విచారణలో ఒకవేళ అక్కడ పది దుకాణాలు ఉండేది అని నిరూపణ అయితే ధ్వంసం చేసిన నాలుగు దుకాణాలు ఎమ్మెల్యే తన సొంత ఖర్చులతో కట్టిస్తాడా అని ప్రశ్నించారు.రామగుండం కార్పొరేషన్ ప్రాంతంలో అనేక కాంప్లెక్స్‌లు ఎమ్మెల్యే మాట మీద దుకాణదారులు నిర్మించుకుంటున్నారని,పేదల కడుపు కొట్టి వాళ్లను రోడ్డు మీద పడేయద్దని ఎమ్మెల్యేను కోరారు. నిజంగా ఎమ్మెల్యేకు సోయి ఉంటే సింగరేణి సీ అండ్ ఎండితో మాట్లాడి రామగుండం కార్పొరేషన్‌లో జరుగుతున్న ప్రతి కాంప్లెక్స్ దుకాణదారుడికి ప్రొసీడింగ్ కాపీలు ఇప్పిచ్చి, టౌన్ ప్లానింగ్ ద్వారా వాళ్లకు అనుమతులు మంజూరు చేయాలన్నారు.వాళ్లకు లీగల్‌గా కాంప్లెక్స్ రూములు మంజూరు చేయాలని కోరారు.ఇంకొకరు ఎమ్మెల్యేగా గెలిస్తే వీళ్లకు అనుమతులు లేకపోతే వచ్చిన ఎమ్మెల్యే వాటిని కూలగొట్టే ప్రమాదం ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.ఎల్బీనగర్ ప్రజలకు సంబంధించి ఏ ఒక్క లబ్ధిదారుడికి అక్కడ రూము కేటాయించకుండా రాజకీయ కుట్రలు చేస్తే సహించబోనని, కోల్పోయిన ప్రతి ఒక్కరికి దుకాణం వచ్చేవరకు పోరాటం చేస్తానని హెచ్చరించారు.



## నాలాలు ఆక్రమించి నిర్మాణాలు చేస్తే ఊరుకునేది లేదు..

## - నగర మేయర్ మహంకాళి స్వామి..

**గోదావరిఖని, జనంసాక్షి :**
నాలాలు ఆక్రమించి నిర్మాణం చేస్తే ఊరుకునేది లేదని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి హెచ్చరించారు. వార్డు సందర్శన లో భాగంగా శుక్రవారం మూడవ డివిజన్‌లోని ప్రశాంత్ నగర్ , వినాయక్ నగర్ లలో స్థానిక కార్పొరేటర్ వద్దూరి రవితో కలిసి పర్యటించారు.ఈ సంధర్భంగా సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ చేపట్టి డివిజన్‌లోని కాలువలలో పూడిక తొలగింపు,రోడ్డుకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు, పిచ్చిచెట్లు,పొదల తొలగింపు పనులను చేపట్టారు.పనుల పర్యవేక్షణ అనంతరం ఆయన మాట్లాడుతూ కాలువల్లో పూడిక తొలగింపు పనులకు వాటిపై చేపట్టిన అక్రమ నిర్మాణాలు అడ్డుగా ఉన్నాయని అన్నారు.అక్రమ నిర్మాణాలతో నీళ్ళు సాఫీగా ప్రవహించకుండా ఆటంకం కలిగిస్తుండడంతో ఇళ్ళల్లోకి వరద వస్తుందని అన్నారు.ప్రజలు నగర పాలక సంస్థకు సహకరించి కాలువలపై చేసిన అక్రమ నిర్మాణాలు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని కోరారు.మూడవ డివిజన్‌లో డ్రైనేజ్‌పై అక్రమ నిర్మాణాల కారణంగా మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోవడం గుర్తించి వాటిని తొలగిశేచడానికి తదుపరి చర్యలు తీసుకోవలసిందిగా పట్టణ ప్రణాళికా విభాగం అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు.రామగుండం నగరాన్ని సమస్యా రహితంగా తీర్చిదిద్దడానికి అవసరమైన నిధులను ఎంఎల్ఎ సహకారంతో మంజూరు చేయించి పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ సంపత్‌కుమార్,ఎఇలు తేజస్విని, మనోజ్,సానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగభూషణం, జూనియర్ అసిస్టెంట్ చంద్రారెడ్డి,ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రకు వారసులు .. విద్యలో అగ్రగాములు..

**కరీంనగర్ ప్రభుత్వ ఆర్ట్స్ కామర్స్**

**కళాశాల విజయ ప్రస్థానం పై ప్రత్యేక కథనం**

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 7 (జనంసాక్షి) :**
తెలంగాణలోని చారిత్రాత్మక, ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో ఒకటైన కరీంనగర్ ప్రభుత్వ ఆర్ట్స్, కామర్స్ జూనియర్ కళాశాల విజయగాథ ఒక స్ఫూర్తిదాయక ప్రయాణం.1969లో స్థాపించబడిన ఈ కళాశాల, తన సుసంపన్నమైన వారసత్వాన్ని ఆధునిక విద్యా ప్రమాణాలతో మేళవిస్తూ, విజయపథంలో సాగుతోంది. ఈ విద్యాసంస్థ కేవలం చదువులకే పరిమితం కాకుండా, దేశానికే గర్వకారణమైన మహనీయులను ఎందరినో ఈ దేశానికి అందించింది. భారత మాజీ ప్రధాని, భారతరత్న పి.వి. నరసింహారావు, జ్ఞానపీఠ పురస్కార గ్రహీత డా. సి. నారాయణరెడ్డి (సినారె), ఓపెన్ లెర్నింగ్ పితామహుడు ప్రొ. జి. రాంరెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వంటి ప్రముఖులు ఈ కళాశాల నుంచి రూపుదిద్దుకున్నవారే. ఇటీవల నిర్వహించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రథమ స్థానం సాధించి ఈ కళాశాల మరోసారి తన సత్తా చాటుకుంది. 2026 - 27 విద్యా సంవత్సరంలో ఈ కళాశాలలో 715 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వీరిలో 26 మంది విద్యార్థులు 90 శాతానికి పైగా మార్కులు సాధించి అద్భుతం సృష్టించారు. ఈ విజయాల పరంపరలో విద్యార్థులు వ్యక్తిగతంగా కూడా అసాధారణ ప్రతిభ కనబరిచారు. శ్రీరమణి 1000 మార్కులకు గాను 994 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో మ(స్రహా మహవీన్ 438/440 మార్కులతో, జహో మహవీన్ 435/440 మార్కులతో ప్రతిభ కనబరిచారు. అలాగే మొహమ్మద్ రాయాన్ దస్తగిర్ 991/1000 మార్కులు సాధించడంతో పాటు, ఏప్‌సెట్‌లో రాష్ట్ర స్థాయిలో 2147వ ర్యాంక్ సాధించి తెలంగాణ ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులలో అత్యుత్తమ ర్యాంకును నమోదు చేశారు. ఈ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్‌ఈసీ, ఏఈసీ కోర్సులతో పాటు పలు వృత్తి విద్యా కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ఇంటరాక్టివ్ ప్లాట్ ప్యానెల్స్, ఆధునిక ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ,



కంప్యూటర్ ప్రయోగశాలల ద్వారా సాంకేతిక ఆధారిత బోధనను అందిస్తూ విద్యార్థులకు నాణ్యమైన, ఆచరణాత్మక విద్యను అందిస్తున్నారు. చదువుతో పాటు ఎన్ఎస్ఎస్, క్రీడలు, సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, సేవా దృక్పథాన్ని పెంపొందిస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్నారు. ప్రిన్సిపాల్, జిల్లా ఇంటర్‌మీడియట్ విద్యాధికారి వి. సత్యవర్ధన్ రావు సమర్థ నాయత్వంలో ఈ కళాశాల విద్య రంగంలో రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తోంది. “చరిత్ర గొప్పదైతే గర్వం కలుగుతుంది .. విద్య గొప్పదైతే భవిష్యత్తు వెలుగుతుంది” అనే నానుడికి ఈ కళాశాల అక్షరాలా నిలువెత్తు రూపంగా నిలుస్తోంది.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బోనాలు, గోరింటాకు సంబరాలు..



**గోదావరిఖని, జనంసాక్షి :**
స్థానిక డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం (ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్-డబ్ల్యూసీ) ఆధ్వర్యంలో బోనాలు,గోరింటాకు సంబరాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ జై కిషన్ ఓఝ ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, మహిళల ప్రాధాన్యతను ప్రతిబింబించేలా కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని బోనాల పండుగ విశిష్టతను,తెలంగాణ సంస్కృతిలో దాని ప్రాధాన్యతను వివరించారు.అనంతరం గోరింటాకు కార్యక్రమాన్ని ఉత్సాహంగా జరిపారు.విద్యార్థినులు పెద్దసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా డబ్ల్యూసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.శారద మాట్లాడుతూ ‘మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ,వాటిని భావితరాలకు అందించడం మనందరి బాధ్యత అన్నారు.మహిళల్లో ఆత్మవిశ్వాసం,ఐక్యత,నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే మహిళా సాధికారత విభాగం ప్రధాన లక్ష్యం’ అని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.ప్రిన్సిపాల్ అందరికి పులిహోర,బెల్లం అన్నం వితరణ చేశారు. ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిసింది.

## బిజెపి కిషన్ మోర్చా రాష్ట్ర ప్రతినిధిగా కొడుకులు గోపాల్ రెడ్డి నియామకం

**కథలాపూర్ ఆగస్టు 7 (జనం సాక్షి)**
భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బస్వాపురం లక్ష్మీ నరసయ్య నాపై నమ్మకంతో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా నన్ను నియమించినందుకు కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బస్వాపురం లక్ష్మీ నరసయ్య కి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు కి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి ఎంపీ అరవింద్ కి బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చిన్నమనేని వికాస్ రావు కి రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డి బోయిన గోపన్నకి మరియు భారతీయ జనతా పార్టీ బంధు మిత్రులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు గత 10 సంవత్సరాలుగా నేను జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహించడం జరిగింది . అధ్యక్షునిగా ఉన్నప్పుడు నాకు సహకరించిన బిజెపి నాయకులకు కార్యకర్తలకు ముఖ్యంగా కథలాపూర్ మండల నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ మీరు నాపై నమ్మకముతో ఇచ్చిన ఈ పదవి రాష్ట్రంలో రైతాంగ సమస్యలపై పోరాడుతూ భారతీయ జనతా పార్టీని ముందుకు తీసుకు వెళ్తానని ఈ సందర్భంగా మరొకసారి పెద్దలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.



## ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి పాడి గేదె మృతి

జమ్మికుంట, ఆగస్టు 7 (జనం సాక్షి):
జమ్మిగుంట మండలంలోని తనుగుల గ్రామ శివారులో గడ్డం రాజయ్య అనే పాడిరైతు బర్రెలు ఓడ్డుపొంటి గడ్డి మేస్తుంటే ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి సుమారు 1,20,000 రూపాయలు విలువ గల ఒక పాడి గేదే చనిపోవడం జరిగిందని ఆ గ్రామ సర్పంచ్ జెక్కే కిరణ్ తెలిపారు.ఈ సందర్భంగా జెక్కే కిరణ్ మాట్లాడుతూ గడ్డం రాజయ్య దంపతులు బర్రెల పాలు అమ్ముకొని జీవనం కొనసాగిస్తున్నారని,వారికి సంబంధించిన పాడి గేదే చనిపోవడం చాలా బాధాకరమని,ఇట్టి విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వారికి నష్టపరిహారం వచ్చే విధంగా కృషి చేస్తానని ఆయన తెలిపారు.అనంతరం గడ్డం రాజయ్య దంపతులను కరెంట్ ఏఈ,వెటర్నరీ డాక్టర్,శంభునిపల్లి గ్రామ సర్పంచ్ కోమల సదానందం,గ్రామ ఉపసర్పంచ్ చింతల రజిత మహేందర్,వార్డు సభ్యులు మారపల్లి ప్రశాంత్,తనుగుల గ్రామ సర్పంచ్ జెక్కే కిరణ్, తనుగుల గ్రామ వార్డు మెంబర్ జైదా శ్రీనివాస్,గ్రామ పెద్దలు ఓదార్చారు.



# గ్రామ సభలో గందరగోళం



**రాయికల్ ఆగస్టు7(జనం సాక్షి):**రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామ పంచాయతీ అవరంలో గ్రామ సర్పంచ్ ఎంభారీ గౌతమీ వెంకటేష్, పాలకవర్గం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామాభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారంపై చర్చించారు. గ్రామంలో చేపట్టాల్సిన సిసి రోడ్ల నిర్మాణం, మురికి కాలువల పూడికతీత, తాగునీటి, గృహజ్యోతి, సరఫరా మరియు వీధి దీపాల నిర్వహణ వంటి పలు అంశాలపై గ్రామస్థులు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు.గ్రామ సభలో గందరగోళానికి కారణాలు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత లోపించడం, అర్హులకు అన్యాయం జరగడం, మౌలిక వసతుల సమస్యలపై అధికారులను నిలదీయడం. అనర్హులకు లబ్ధి చేకూర్చడం, పథకాల మార్గదర్శకాలపై ప్రజలకు అధికారులకు మధ్య స్పష్టత లేకపోవడంతో సమావేశాలు ఉద్రిక్తంగా మారుతున్నాయి.మౌలిక వసతులుడ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం, రోడ్లు దెబ్బతినడం, తాగునీటి కొరత వంటి స్థానిక సమస్యలపై అధికారులను నిలదీయడం జరిగింది.అధికారుల మధ్య ప్రతిష్టంభనసమస్యలపై స్పష్టమైన హామీలు రాకపోవడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లిగ్రామస్తుల ఆవేదన అధికారుల సమాధానాలతో సంతృప్తి చెందకపోవడం వల్ల సభలు గందరగోళంగా మారుతున్నాయి. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది సమన్వయంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ నాయకులు గ్రామ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## పారమిత వరల్డ్ స్కూల్ లో ఘనంగా హౌస్ ప్రారంభ వేడుకలు



**కరీంనగర్ అర్బన్, ఆగస్టు 7 (జనంసాక్షి) :** స్థానిక అల్గునూర్‌లోని పారమిత వరల్డ్ స్కూల్‌లో హౌస్ ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల డైరెక్టర్ ఇ.ప్రసూన ముఖ్య అతిథిగా హాజరై దీపప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా విద్యార్థులు హౌస్‌ల వారీగా పతాకావిష్కరణ, క్రీడా ప్రమాణ స్వీకారం, ఆకట్టుకునే మార్చ్‌పాస్ట్‌తో వేడుకలను ప్రారంభించారు. అనంతరం హౌస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను గగన్, పృథ్వి, అగ్ని, సూర్య హౌస్‌లుగా విభజించి, ఆయా హౌస్‌లను డైరెక్టర్ ఇ .ప్రసూన ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు గగన్, పృథ్వి, అగ్ని, సూర్య హౌస్‌ల విద్యార్థులు తమ తమ హౌస్‌ల థీమ్‌కు అనుగుణంగా దేశభక్తి, ప్రకృతి పరిరక్షణ, శక్తి, విజ్ఞానాభివృద్ధి వంటి సందేశాత్మక అంశాలతో ఆకట్టుకునే నృత్య ప్రదర్శనలతో అలరించారు. విద్యార్థుల ఉత్సాహభరితమైన ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా డైరెక్టర్ ఇ.ప్రసూన మాట్లాడుతూ, "హౌస్ సిస్టమ్ ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, జట్టుగా పనిచేసే నైపుణ్యం, సేవాభావం, క్రీడాస్ఫూర్తి పెంపొందుతాయి. గత 30 సంవత్సరాల కు పైగా పారమిత పాఠశాలల్లో ఈ విధానాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నామని, ప్రతి విద్యార్థి తన హౌస్ గౌరవాన్ని నిలబెట్టేలా విద్యా, క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. పారమిత ప్రిన్సిపాల్ శ్రీకర్ మాట్లాడుతూ... పాఠశాలలో హెడ్ బాయ్, హెడ్ గర్ల్, అలాగే ప్రతి హౌస్‌కు కెప్టెన్, వైస్ కెప్టెన్, అసెంబ్లీ కెప్టెన్, సీసీఏ కెప్టెన్, స్పోర్ట్స్ కెప్టెన్‌లను ఎన్నికల ద్వారా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ నాయకత్వ బృందాల ఆధ్వర్యంలో విద్యార్థులు విద్యా, క్రీడా, సాంస్కృతిక, సహపాఠ్య కార్యక్రమాల్లో సంవత్సరం పొడవునా పరస్పరం పోటీపడుతూ ప్రతిభను చాటుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు, ప్రిన్సిపాల్ ఎం. శ్రీకర్,సమన్వయ కర్త దీప్తి రాణి హౌస్ కన్వీనర్ కె. శ్రీనివాస్, పీ.ఈ.టీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవవేడుకలు



**చొప్పదండి, ఆగస్టు 7( జనం సాక్షి ):** చొప్పదండి పట్టణంల జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను పట్టణ పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ చౌరస్తాలోని నేతన్న విగ్రహానికి పద్మశాలి సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.చేనేత దినోత్సవం సందర్భంగా పద్మశాలి కుల బాంధువు లు చేసిన ర్యాలీ తో పలు కార్యక్రమం లు చొప్పదండి పట్టణ ప్రజలను ఆకట్టుకున్నాయి, ప్రజల కు వస్త్రం విలువ, వస్త్రం నేసే నేతన్న కష్టం అన్ని కళ్ళకు కట్టి నట్టు చూపారు .కార్యక్రమంలో పద్మశాలి కుల సంఘాలు ,చేనేత సంఘాలు ,పవర్‌లూమ్ సంఘాలు,పవర్‌లూమ్ కార్మిక సంఘాలు,పద్మశాలి కుల అనుబంధ సంఘాలు, పద్మశాలి మహిళా సంఘాలు,యువజన సంఘాలు తో పాటు చేనేత అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రతి ఒక్కరూ పాల్గొన్నారు.

## ఉచితంగా పెట్రోల్ పోయాలంటూ బెదిరింపులు



### రౌడీషీటర్ ప్రశాంత్‌పై కేసు నమోదు

గన్నేరువరం, ఆగస్టు 07 (జనంసాక్షి): గన్నేరు వరం మండలం గునుకుల కొండా పూర్‌లోని పెట్రోల్ బంకులో హన్మజీ పల్లికి చెందిన అమ్మిగల్ల ప్రశాంత్ ఉద్దేశ పూర్వక బెదిరిం పులకు పాల్పడ్డాడు .ఘటన వివరాలు: జూలై 28, 2026 రాత్రి పెట్రోల్ బంకుకు వెళ్లిన ప్రశాంత్.. తనకు ఉచితంగా పెట్రోల్ పోయాలంటూ అక్కడి సిబ్బందిని బెదిరించాడు. బంక్ యజమాని రాజరెడ్డి అదే రోజు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు, కోర్టు అనుమతితో పోలీసులు కేసు నమోదు చేశారు. నేరచరిత్ర: నిందితుడు ప్రశాంత్ పై వివిధ పోలీస్ స్టేషన్లలో ఇప్పటికే 19కి పైగా కేసులు ఉండగా, గన్నేరువరం పోలీస్ స్టేషన్‌లో ఆయనపై రౌడీషీట్ కూడా నమోదై ఉంది అని ఎస్సై నరేందర్ రెడ్డి తెలిపారు.




## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ




**ముస్తాబాద్ ఆగస్టు 07 (జనం సాక్షి )** ముస్తాబాద్ మండల కేంద్రంలో రైతు వేదికలో మండల రెవెన్యూ అధికారి ఫారుక్ ఆధ్వర్యంలో 54 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పలు గ్రామాల సర్పంచుల చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల పెళ్లిలకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ ద్వారా ఆర్థికంగా భరోసా కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందు పట్ల అంజిరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి గ్రామ సర్పంచులు మట్ట వెంకటేశ్వర్ రెడ్డి పెద్దిగారి యాదమ్మ మాదాస్ అనిల్ ఎమ్మార్వో ఫరూక్ రెవెన్యూ సిబ్బంది లబ్ధిదారులు పాల్గొన్నారు